కరీంనగర్ వార్త
సోమవారం 29, ఆగష్టు 2022 | 16 పేజీలు

# నేడు పెద్దపల్లికి సిఎం కెసిఆర్



- ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవాలు
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి, కలెక్టర్, ఎంపీ, రామగుండం ఇన్‌ఛార్జి సిపి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నేడు పెద్దపల్లి జిల్లాకు వస్తున్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కార్యాలయం, జిల్లా టిఆర్ఎస్ పార్టీ ఆఫీసులను ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా చేపట్టనున్నారు.



2వపేజీలో...

## ప్రశాంతంగా కానిస్టేబుల్ అభ్యర్థుల రాతపరీక్ష

16 లో..

# ఆసరా పింఛన్ల పంపిణీలో తెలంగాణ అగ్రగామి



16 లో..



# నేడు పెద్దపల్లికి ముఖ్యమంత్రి కెసిఆర్

మొదటి పేజీ తరువాయి

కాగా ఏర్పాట్లను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ, ఎంపీ వెంకటేష్ నేత, ఎమ్మెల్సీలు భాను ప్రసాద్ రావు, రమణ, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్‌సింగ్ తదితరులు ఆదివారం రోజు పరిశీలించారు. నూతన కలెక్టరేట్, జిల్లా తెరాసా పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను, సభా ప్రాంగణాన్ని వారు పరిశీలించి అధికారులకు, నాయకులు పలు సలహాలు, సూచనలు చేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమాలు, సభా ప్రాంగణం వద్ద ఎటువంటి లోటు పాట్లు లేకుండా విజయవంతం ముగిసేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా బందోబస్తుకు






సంబంధించిన రామగుండం ఇన్‌ఛార్జి పోలీస్ కమీషనర్ వి.సత్యనారాయణ పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బందోబస్తుకు వచ్చిన పోలీసు అధికారులు సిబ్బంది సిఎం పర్యటించే ప్రాంతాలు, చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాలను గమనిస్తూ ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. సిఎం పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ జరగకుండా మొత్తం బందోబస్తు 15 సెక్టార్లుగా విభించడం జరిగింది. ఎస్‌పిలు, అడిషనల్ ఎసిపిలు, ఎసిపిలు, డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు, ఎఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్, మహిళా కానిస్టేబుల్స్, హోంగార్డులు, మహిళా హోంగార్డులు, స్పెషల్ పార్టీస్, రోప్పార్టీస్, బిడి టీమ్స్, డాగ్ స్క్వాడ్, సెక్యూరిటీ వింగ్, మఫ్టీ పార్టీ మొత్తం 3వేల మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు కమీషనర్ తెలిపారు.

## దేశానికే ఆదర్శంగా ఆసరా పెన్షన్

**-సంక్షేమమే టిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం - చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**



**కొడిమ్యాల ప్రభాతవార్త:** కొడిమ్యాల మండల కేంద్రంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఆసరా పెన్షన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలనుఅందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా యాభై లక్షల మందికి పెన్షన్లు అందుతున్నాయని అన్నారు. ఈ పెన్షన్లను రాష్ట్ర ప్రభుత్వమే అందజేస్తుందని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విదంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమప థకాలు అమలవుతున్నాయని అన్నారు. పుట్టిన శిశువు నుండి చనిపోయే వృద్దుల వరకు ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. 70 ఏండ్ల పరిపాలనలో బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసింది ఏమి లేదని అన్నారు. మతాలమధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం బిజెపి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్వర్ణలత జడ్పీటీసీ ప్రశాంతి, సర్పంచ్‌లు అధ్యక్షులు కృష్ణరావు, సింగిల్ విండో చైర్మెన్ కృష్ణరావు, గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులను మరిచిన సిఎం కేసీఆర్

**- ఫోరం జిల్లా అధ్యక్షులు ఐలయ్య యాదవ్**

**ఓదెల, ప్రభాత వార్త:** తెలంగాణ ఉద్యమకారులను సిఎం కేసీఆర్ మరచిపోయారని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ తన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రత్యేక రాష్ట్రం కోసం తెలంగాణలో 2001 నుండి 2014 వరకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అనేక పోరాటాలు చేసి పోరాటంలో జైలు పాలై కేసులను ఎదుర్కొని ప్రత్యేక రాష్ట్రం కోసం కుటుంబం ఎంతో ఆర్థికంగా నష్టపోయిన పోరాటం ఆపలేదని, కేసీఆర్ ఉన్నాడనే భరోసాతో



పోరాటం సాగించామన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితి అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఉద్యమకారులను ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ఉద్యమకారులకు రాష్ట్రంలో ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేసి భారతదేశం స్వతంత్ర్యం కోసం పోరాటం చేసి భాగస్వాములైన స్వాతంత్ర్య సమర యోధుల వలనే తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ప్రతి వ్యక్తికి పింఛన్



ఇస్తామని ఆనాడు చెప్పిన కేసీఆర్ 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన నుండి ఇప్పటి వరకు తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర బడ్జెట్‌లో ఉద్యమకారుల కొరకు ఎలాంటి బడ్జెట్ కేటాయించలేదని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదని, సిఎం కేసీఆర్ మాటలకే పరిమితం అవుతాడా లేదా ఉద్యమకారులకు న్యాయం చేస్తాడా లేదా డబ్బులున్న వారికే పదవులు కేటాయిస్తారా...? టిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేస్తాడా.... లేదా డబ్బులున్న వారికే పదవులు కేటాయిస్తారా.... టిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ఉద్యమకారుల దూరం ఉండేటట్లు సిఎం కేసీఆర్ చూస్తున్నారని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ తన ఆవేదన వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**- ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలి - మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి**



**ఓదెల, ప్రభాత వార్త:** రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం ఓదెల మండలంలోని పొట్కపల్లి గ్రామంలో ఆదివారం వశిష్ఠ స్కూల్ ప్రాంగణంలో బిజెపి మండల బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు శనిగరపు రమేష్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి హజరై పార్టీ జెండా ఆవిష్కరించారు. ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.... బిజెపి పార్టీ దేశ నలుమూలల వ్యాపిస్తూ నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని, బిజెపి అగ్రనాయకత్వం తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా కార్యాచరణ రూపొందిస్తున్నారని, ప్రతి బూత్ స్థాయి కమిటి సభ్యులు వాటిని బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, సిఎం కేసీఆర్ అవినీతిపై పోరాటం చేయాలని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని, నియోజకవర్గంలో పోలీస్ యాంత్రాంగం టిఆర్ఎస్ కార్యకర్తలలాగా పనిచేస్తున్నారని త్వరలోనే పోలీస్ స్టేషన్‌లో శుద్ధి కార్యక్రమాన్ని తానే స్వయంగా చేపడతామని అన్నారు. నేను 1999లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వర్తించానన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సమస్యలను గాలికొదిలేసి రైతు ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలను పరామర్శించకపోగా, ఇతర రాష్ట్రంలో రైతులు మరణిస్తే వారిని పరామర్శించారు. ఇతర రాష్ట్రాల రైతు సంఘాల నాయకులకు ప్రగతి భవన్‌కు వస్తే వారికి గొప్పలు చెప్పడం విడ్డూరంగా ఉందని, రైతాంగం యూరియా కొరతతో ఇబ్బంది పడొద్దని, ఆర్ఎఫ్‌సిఎల్ కర్మాగారాన్ని కేంద్ర ప్రభుత్వం తెరిపిస్తే, రామగుండం స్థానిక టిఆర్ఎస్ నాయకులు ఉద్యోగాల పేరుతో కోట్లు దండుకున్నారని అన్నారు. ఈ ముఠా చేతిలో మోసపోయిన హరీష్ గౌడ్ ఆత్మహత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని, హరీష్ గౌడ్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని, మృతుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలుసిద్ధంగా ఉన్నారని కార్యకర్తలు అధైర్య పడకుండా పార్టీని బలోపేతం చేయాలని వారన్నారు. రూప నారాయణ పేటకు చెందిన బిజెపి నాయకులు నక్సల్ ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి నిధుల నుండి మంజూరు కాబడిన వంతెన నిర్మాణంపై గురించి మండల అధ్యక్షులు రమేష్ తెలుపగా, ఈ విషయాన్ని రామకృష్ణ రెడ్డికి తెలపగా ఈ సమస్యపై కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు మీస అర్జున్ రావు, ఆది సతీష్, పుల్ల సదయ్య, కుక్కల మహేందర్, పుల్లూరి పృథ్వీరాజ్, తుమ్మల దామోదర్, కొత్త వెంకట్ రెడ్డి, కొంగరి అనిల్, పుల్లూరి రాంబాబు, వివిధ గ్రామాల బూత్ కమిటి సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే

**- ఎంపీటీసీల మండల ఫోరం అధ్యక్షులు గోపు రవీందర్‌రెడ్డి**

**మానకొండూర్, ప్రభాతవార్త:** పోచంపల్లి-రంగాపేట గ్రామ మోడల్ స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు ఏర్పాటుకు కృషి చేసిన రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ కు మానకొండూర్ మండల ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు గోపు రవీందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గోపు రవీందర్‌రెడ్డి మాట్లాగుతూ మండలంలోని పోచంపల్లి, దేవంపల్లి, గంగిపల్లి, కొండపల్కల, మానకొండూర్, చెంజర్ల, ఖాదరగూడెం, ఈదులగట్టపల్లి, ముద్దికుంట, వెల్ది, వేగురుపల్లి, పచ్చునూర్, లక్ష్మీపూర్, శ్రీనివాస్‌నగర్ గ్రామాల నుండి విద్యార్థులు సుమారు 600మంది మోడల్ స్కూల్లో చదువులు కొనసాగిస్తున్నారు. మోడల్ స్కూల్‌కి వెళ్లే విద్యార్థులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రైవేట్ వాహనాలలో వెళ్లి చదువులను కొనసాగిస్తురని, విద్యార్థుల సౌకర్యం కోసం ఆర్టీసీ బస్సును ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో విద్యార్థుల సమస్య పరిష్కారం కోసం ఆర్టీసీ



అధికారులతో మాట్లాడి విద్యార్థుల కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హామీ ఇచ్చి, విద్యార్థుల కోసం బస్సు ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, ఆర్టీసీ అధికారులకు విద్యార్థుల తల్లిదండ్రుల పక్షాన, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మానకొండూర్ వైపు నుండి శ్రీనివాస్‌నగర్, జగ్గయ్యపల్లి, వెల్ది, వేగురుపల్లి, ఊటూరు, పచ్చునూరు గ్రామాల విద్యార్థుల కోసం మరొక్క బస్సు ఏర్పాటుకు ఎమ్మెల్యే ఆర్టీసీ అధికారులు కృషి చేయాలని గోపు రవీందర్‌రెడ్డి కోరారు.

# బండి పాదయాత్ర ఢిల్లీలో చేయాలి

### ప్రజాసంగ్రామ యాత్రతో ఒరిగిందేమీ లేదు

### టిఆర్ఎస్ జోలికి వస్తే తరిమికొడతాం

### టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి.రామకృష్ణారావు

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ చేపడుతున్న ప్రజాసంగ్రామ యాత్రతో తెలంగాణలో ఒరిగిందేమీ లేదని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి. రామకృష్ణారావు అన్నారు. నాలుగో విడత చేపడుతానంటున్న ప్రజాసంగ్రామ యాత్రను తెలంగాణలో కాకుండా ఢిల్లీలోని మోడీ, అమిత్‌షా వద్దకు చేపట్టి ప్రజలకిచ్చి హామీలను నెరవేర్చాలన్నారు. కరీంనగర్‌లో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బిజెపి అధికారంలోకి వస్తే జన్‌ధన్ ఖాతాదారులకు రూ.15 లక్షలు, కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు. తెలంగాణకు మెడికల్ కాలేజీ, అభివృద్ధికి నిధులు ఇవ్వమని పాదయాత్ర చేయాలన్నారు. మూడో ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు సభలో 3 నిమిషాలకు కూడా పాదయాత్ర అనుభవాలపై మాట్లాడలేకపోయారని విమర్శించారు. ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. యాత్రలో అడుగడుగునా తెలంగాణ కోసం కెసిఆర్ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు దర్శనమిచ్చాయన్నారు. తెలంగాణ సాధనకై 2001 నుంచి 2014 వరకు కెసిఆర్ అలుపెరుగని సంగ్రామం చేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. బండి సంజయ్ చేపడుతున్న సంగ్రామ యాత్ర డూప్లికేట్ యాత్రగా ఎద్దేవా చేశారు. సిబిఐ, ఈడీలతో టిఆర్ఎస్ నేతలను బెదిరించలేరన్నారు. కవితపై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని, యావత్తు తెలంగాణ ప్రజలు కవితకు అండగా ఉన్నారని తెలిపారు. టిఆర్ఎస్ పార్టీ, నాయకుల జోలికి వస్తే తరిమికొడతామని హెచ్చరించారు. నాయకులు చల్ల హరిశంకర్, కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ రెడ్డవేణి మధు, సుడా సభ్యులు చీటి రాజేందర్‌రావు, తోట మధు, ఉదారపు మారుతి, నేతి రవివర్మ, టిఆర్ఎస్‌వి జిల్లా కో ఆర్డినేటర్ పొన్నం అనిల్‌కుమార్, ఎంపిటిసి ధ్యావ మధుసూధన్, నాయకులు నారదాసు వసంత్‌రావు, గందె కల్పన, ఇఫ్తెకార్, ఒడ్నాల రాజు, చొక్కారపు చంద్రం తదితరులున్నారు.



## సాయిబాబా ఆలయంలో హనుమాన్ చాలిసా పారాయణం

చొప్పదండి ప్రబాతవార్త:

శ్రావణమాసం శని అమావాస్య సందర్బంగా సాయిమహిళా సేవా సమితి ఆద్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఆలయ నిర్మాణ పనులు ఎలాంటి ఆటంకాలు కాకుండా త్వరగా పూర్తి కావాలని లలితా, విష్ణు, శివ చాలీసా, తదితర పారాయణములు చేయుటకు ఏర్పాట్లు చేశామని, అందులో భాగంగా హనుమాన్ చాలిసా పారాయణం చేశామని సేవా సమితిబృందం తెలిపారు. ఆలయ చైర్మెన్ మాట్లాడుతూ ఇలాంటి ఆద్యాత్మీకత పారాయణములు చేస్తున్న సేవా సమితి బృందాన్ని అభిన ందిస్తూ ఆలయ నిర్మాణ అతిత్వరలో పూర్తి చేసివిగ్రహ ప్రతిస్టాపన తేదిని ప్రకటిస్తామని అన్నారు. అలాగే మహిళా సేవా సమితి వారు సాయిబాబా జీవిత చరిత్ర పారాయణాల అద్యయాలు కూడా పారాయణాలు చేయాలని సేవా సమితి బృందమునకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దండె లావణ్య, కటుకం రమాదేవి, ఆవునూరి శ్రీలక్ష్మి, దూస లావణ్య, బ్రహ్మణపల్లి లత, కొత్తపల్లి విజయలక్ష్మి, దూస శారద, దూస అరుణ, దండె జమున, కావ్య, వెంగళభారతి,కొంజర్ల లీలరాణి, తదితరులు పాల్గోన్నారు.



## గణేష్ మండపాల అనుమతుల పేరిట ఆంక్షలు తగవు

### - బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ

చొప్పదండి ప్రబాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే వారిపై అనుమతులు తీసుకోవాలంటూ విదిస్తున్న ఆంక్షలు సిగ్గుచేటని బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అనంతరం హిందువుల ఐకమత్యంను దెబ్బతీయాలనే కుట్రతో పోలీస్‌స్టెషన్‌లో గణేష్ మండప నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలని వారి ఖర్చుతోనే ప్రభుత్వ నిబంధనలకు సంబందించిన ఫ్లెక్సిలు ప్రదర్శించుకోవాలని విద్యుత్ అధికారుల అనుమతులు తీసుకోవాలని ఇబ్బందులకు గురి చేస్తూ క్రమంగా హిందువులను వారి ఉత్సవాలు జరుపుకోకుండా దూరం చేసేవిధంగా చేయూటాన్ని బిజేపి తీవ్రంగా వ్యతిరేఖిస్తుందని అన్నారు. ఏ ఇతర వర్గాలకు వారి పండగలకు లేని ఆంక్షలు కేవలం హిందు వులకే ఎందుకని హిందువుల ఓట్లతో గద్దెనెక్కిన ప్రభుత్వం హిందువుల ఐకమత్యంగా జరుపుకునే ఉత్సవాలను వారి దూరం చేసే ప్రయత్నంలో బాగమేఈ ఆంక్షలని రాబోయే బిజేపి ప్రభుత్వంలో అన్ని జిఒలను రద్దు చేసి స్వేచ్చగా పండుగలు జరుపుకునే రోజు దగ్గరలోనే ఉందని గుర్తు చేశారు.



## ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి మండల పద్మశాలి సంఘం అద్యక్షులుగా మచ్చ రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్‌ఏనుగు రవీందర్ శుభాకంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల ప్రెసిడెంట్ వెల్మశ్రీనివాస్ రెడ్డి, ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, కొత్త గంగారెడ్డి, నలుమాచు రామకృష్ణ, దండే కృష్ణ, గుడిపాటి వెంకటరమణరెడ్డి, మహేశుని మల్లేశం, కొత్తూరి నరేష్, కొత్తూరి మహేష్, అజ్జు, పాషా, చీకట్ల రాజశేఖర్ తదితరులు పాల్గోన్నారు.



## కిసిఆర్ చిత్రపటానికి పాలాబిషేకం

చొప్పదండి ప్రబాతవార్త:

మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కొత్త ఫించన్ లు రావడంతో కెసిఆర్ చిత్రపటానికి చొప్పదండి టిఆర్ఎస్ ఎస్‌సి సెల్ అద్యక్షులు ముద్దం కుమార్ ఆద్వర్యంలో పాలాబిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌అప్పిడి సౌజన్య సుందర్ రెడ్డి, జంపాల ప్రవీణ్, భక్తుల గంగయ్య, వనపర్తి చంద్రయ్య, దాసరి గంగవ్వ, ఆకుల వెంకటి, సంకరి మోహన్, గుమ్మడి సత్తయ్య, కనకం శ్రీనివాస్, తదితరులు పాల్గోన్నారు.



## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా కసిరెడ్డి మణికంఠరెడ్డి

కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడిగా కరీంనగర్‌కు చెందిన కసిరెడ్డి మణికంఠరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర 3 వ మహా సభలు 26, 27, 28 తేదీలలో కొత్తగూ డెంలో జరగగా మణికంఠరెడ్డిని రాష్ట్ర అధ్య క్షుడిగా మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. మణికంఠ కరీంనగర్ నగర ఎఐఎస్ఎఫ్ అధ్యక్షునిగా, ప్రధాన కార్యద ర్శిగా, ఉమ్మడి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శిగా, నూతన జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనేక స్థాయిలో పనిచేసి విధ్యార్థి ఉద్యమాలు నడిపించాడు. అంచెలంచెలుగా ఎదిగి రాష్ట్ర అధ్యక్షుడిగా మణికంఠరెడ్డి ఎన్నిక పట్ల విధ్యార్థిలోకం హర్షం వ్యక్తం చేస్తుందని సిపిఐ నగర కార్యదర్శులు సురేందర్‌రెడ్డి, పైడిపల్లి రాజులు సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. రానున్న కాలంలో అనేక ఉద్యమాలు నడిపి రాష్ట్రవ్యాప్తంగా సంఘ బలోపేతానికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## టిజి పెటా జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:

తెలంగాణ కరీంనగర్ జిల్లా వ్యాయమ ఉపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశం ఆదివారం అంబేద్కర్ స్టేడియంలో జరిగింది. ఈ సంధర్బంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా సొల్లు సారయ్య, ప్రధాన కార్యదర్శిగా అంతటి శంకరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ కొన్ని రాజిరెడ్డి,



ఉపాధ్యక్షుడు కర్ర వెంకట్‌రెడ్డి, కోశాధికారిగా యేముల రవికుమార్, మహిళా కార్యదర్శి బత్తిని జ్యోతి, సంయుక్త కార్యదర్శులుగా కౌడగాని శ్రీనివాస్, ఇనుముల రవీందర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుత శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా పత్తి రాజు, సొల్లు అనిల్‌కుమార్, ఉయ్యాల విష్ణువర్ధన్, చేరాల పరబ్రహ్మం, ఇమ్మడి భరత్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ సంధర్బంగా అధ్యక్షుడు సారయ్య మాట్లాడుతూ వ్యాయామ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేస్తానన్నారు. ఎన్నికైన వారిని గౌరవాద్యక్షుడు దొనకొండ ప్రభాకర్‌రెడ్డి అబినందించారు.

## సభ విజయవంతం

కొడిమ్యాల ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని అక్షయ గార్డెన్‌లో నిర్వహించిన సభ విజయవంతమైంది. ఆసరా పెన్షన్ల పంపిణి కోసం చేసిన సమావేశానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంంలో మార్కెట్ కమిటి చైర్మెన్ నరేందర్ రెడ్డి, టిఆర్ఎస్ మండల అద్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, ఉపాధ్యాక్షుడు రొడ్డ శరత్, ఎస్సీ సెల్ అద్యక్షులు నెల మహేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు టిఆర్ఎస్ నాయకులు పాల్గోన్నారు.



## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### -- మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు



*కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:*

ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరిశుభ్రత కోసం ప్రతి ఆదివారం పది నిమిషాలు కేటాయించాలని కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు ప్రజలను కోరారు. ఆదివారం 9వ వార్డు పరిధిలోని పరిసరాల్లో నీటి నిల్వలను తొలగించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటి పరిసరాల్లో నిరూపయోగంగా ఉన్న డ్రమ్ములు, వస్తువులు, పూల కుండీలలో నీటి నిల్వలను ఆధారంగా చేసుకుని దోమలు వృద్ధి చెంది, దోమ కాటుతో డెంగీ, మలేరియా లాంటి విషజ్వరాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వేణుమాధవ్, పిడి రవీందర్, కౌన్సిలర్లు విజయ్, రమేష్, స్వర్గం వజ్రా దేవి, మెప్మా అధికారులు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

*కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:*



వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ప్రజా ప్రస్థానం పాదయాత్రపై మంత్రి గంగుల కమలాకర్ హేళనగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాయని తెలంగాణ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ వరాల శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....ప్రజా సమస్యలు నిరంతరం తెలుసుకుంటూ ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఉంటే ఓర్వలేక మంత్రి గంగుల, అలాగే పార్టీ నాయకులు షర్మిలపై హేళనగా మాట్లాడుతున్నారని, మరోసారి హేళనగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆపోలోరీచ్ సౌజన్యంతో రేపు ఉచిత వైద్య శిబిరం

*కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:*

అపోలో రీచ్ ఆసుపత్రి సౌజన్యంతో నగరంలోని ఇందిరానగర్ పెన్షనర్ భవన్‌లో మంగళవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆపోలో రీచ్ ఆసుపత్రి ఆడ్మినిస్ట్రేటర్ ప్రమోద్ గుప్తా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తుంటి, మోకాళ చిప్పల మార్పిడి, కీళ్ళ శాస్త్ర చికిత్సల నిపుణులతో ఈ శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో ఉచితంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. సమీప రిటైర్డ్ ఉద్యోగులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## హరీష్ కుటుంబానికి రూ.కోటి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి



*శంకరపట్నం, ప్రభాత వార్త:*

హరీష్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగేందర్ డిమాండ్ చేశారు. అంబాలపూర్ గ్రామానికి చెందిన రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ బాధితుడు హరీష్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించి, కోటి రూపాయలను ఇవ్వాలని, అలాగే రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ హరీష్ మృతికి నైతక బాధ్యత వహిస్తూ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్యోగం ఇప్పిస్తామని నమ్మబలికి ఒక్కొక్కరి దగ్గర నుండి డబ్బులు దండుకున్నారని, అధికార పార్టీ ఎమ్మెల్యే అనుచరులు మాఫియాగా ఏర్పడి 790 మంది నిరుద్యోగుల నుండి 45 నుండి 50 కోట్ల వరకు డబ్బులు దండుకున్నారన్నారు. డబ్బులు అడిగితే ఇవ్వకపోగా బాధితులు రోడ్డు ఎక్కి ధర్నాలు చేస్తుంటే వారికి అండగా నిలుస్తున్న వివిధ పార్టీల నాయకులను స్థానిక ఎమ్మెల్యే చందర్ అరెస్టులు చేపించడం సిగ్గుచేటని అన్నారు. హరీష్ మృతిపై ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రమేయం కూడా ఉన్నట్లు అనుమానలున్నాయన్నారు. ఎమ్మెల్యే చందర్ రాజీనామా చేసి తన నిజాయితీని కాపాడుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు డబ్బులు ఇచ్చేంత వరకు బాధితుల పక్షాన సమరశీల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో సిబిఐకి ఫిర్యాదు చేయడం జరిగిందని, గవర్నర్‌ను కలువబోతున్నామని, న్యాయం కోసం హైకోర్టు సంప్రదిస్తామని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



*శంకరపట్నం, ప్రభాత వార్త:*

ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కేశవపట్నం గ్రామంలో నిర్వహించుకున్నారు. 1992 - 1993 వ సంవత్సరంలో కేశవపట్నం జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యానుఅభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుని ప్రస్తుత స్థితిగతులను, ఆ సమయంలో జరిగిన ఘటనను గుర్తు చేసుకుని ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించి, బోధనలు చేసిన గురువులను శాలువాలతో, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గురువులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి విగ్రహా పతిష్టాపన



*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :*

పట్టణంలోని 12వార్డు చంద్రంపేట వార్డులో పెద్దిరాజు, పెద్దమ్మతల్లి విగ్రహా పతిష్టపన అదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన



కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ ముదిరాజ్‌లకు మంత్రి కేటిఆర్ సంక్షేమ భవనం కట్టించాలని అన్నారు. అలయ అవరణలో మొక్కలు నాటరు. ఈ కార్యక్రమంలో బిసి స్టడి సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామి, పిట్టల భూమేష్ ,వంకయల కార్తిక్ నాయకులు సూర దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్ళు మూసుకొని నిరసన తెలిపిన వీఆర్‌ఏలు



*ప్రభాతవార్త, ఇల్లందకుంట :*

ఇల్లందకుంట మండల వీఆర్ఏ జేఏసి చైర్మన్ భైరుమల్ల తిరుపతి ఆధ్వర్యంలో కొనసాగుతున్న వీఆర్ఏల నిరవధిక సమ్మె 35వ రోజుకు చేరుకుంది. నిరవధిక సమ్మెలో భాగంగా 35వ రోజు వీఆర్ఏలు కళ్ళు మూసుకొని వీనూత్నంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. గత 35 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎటువంటి న్యాయమైన హామీ రాలేదని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జేఏసి కోచైర్మన్ పంజాల జనార్ధన్, ప్రధాన కార్యదర్శులు భైరుమల్ల సంపత్, ముద్రబోయిన రవికుమార్, కోశాధికారులు దర్గుల మధుకర్, కోడం పోచమ్మ, సమన్వయకర్తలు భోగం విష్ణువర్ధన్, చదువు విక్రమ్‌రెడ్డి, కనుమల్ల మల్లయ్య, ధార కౌసల్య, ఎమ్‌డి సర్వర్, మాదాసు రమ, గూడెపు కవిత, నేరెళ్ళ అనూష, పర్లపల్లి కనుకయ్య, గుత్తికొండ లింగయ్య, మైలగాని సారయ్య, గుత్తికొండ సంపత్, మీనుగు సదానందం, చింత కొమురయ్య, కర్నె రమేష్, చర్లపల్లి కవిత, పెనుకుల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## డప్పు కళాకారులకు టి షర్టుల పంపిణి



*గంగాధర,ప్రభాతవార్త....*

గంగాధరమండలంలోని డప్పుకళాకారులకు సర్పంచ్‌లఫోరం అధ్యక్షులు మడ్లపెల్లి గంగాధర్ ఆద్వర్యంలో మాఊరు మాసినిమా యూట్యూబ్ చానల్ ఆధినేత చెలిమల్ల కిరణ్ ఆదివారం టిషర్టులు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో బైరెడ్డి సిద్దార్థరెడ్డి, కరీంనగర్ జిల్లా యువ నాయకులు మడ్లపెల్లి జలెందర్, రుద్రాక్ష శ్రీనివాస్, మండలంలోని డప్పు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన హరీష్ అంత్యక్రియలు

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

పెద్దపల్లి జిల్లా రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉద్యోగం కోసం అప్పులు చేసి మధ్య దళారికి లక్షల రూపాయలు అందజేసిన ముంజ హరీష్ అంత్యక్రియలు ఆదివారం అంబాలపూర్ గ్రామంలో ప్రశాంతంగా ముగిసాయి. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.... కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం అంబాలపూర్ గ్రామానికి చెందిన ముంజ హరీష్ పెద్దపల్లి జిల్లా రామగుండం ఎరువుల కంపెనీ(ఆర్ఎఫ్‌సిఎల్)లో ఉద్యోగం కోసం మధ్య దళారులకు 7 లక్షల 60వేల రూపాయలు ముట్ట చెప్పి నాలుగు నెలలు మాత్రమే ఎరువుల కంపెనీలో హామాలీగా బస్తాలు మోసే ఉద్యోగం చేసిన హరీష్‌ను కంపెనీ యాజమాన్యం తొలగించారు. మనస్థాపానికి గురైన హరీష్ ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని మధ్య దళారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోకపోవడంతో ఈనెల 26న ఇంట్లో నుండి వెళ్ళిన హరీష్ పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్



మండలం సిద్దపల్లి శివారులోని వ్యవసాయ బావిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన పాఠకులకు విధితమే. పెద్దపల్లి జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న హరీష్ మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి ఈనెల 27న తరలించిన పోలీసులు పోస్టుమార్టం నిర్వహించి అదే రోజు స్వగ్రామం శంకరపట్నం మండలం అంబాలపూర్ కు తరలించారు. హరీష్ బాబాయి లింగమూర్తి, నానమ్మ కేదారేశ్వరుని దైవ దర్శనం కోసం వెళ్ళగా దహన సంస్కారాలను ఆదివారం నిర్వహించారు. మృతదేహాన్ని వివిధ పార్టీల నాయకులు, కరీంనగర్ జిల్లా బిజెపి నాయకులు సందర్శించి పూలమాలలు వేసి, నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు.

**-- పోలీసుల బందోబస్తు నడుమ అంత్యక్రియలు....**

హుజురాబాద్ రూరల్ జనార్ధన్, కేశవపట్నం ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జిల్లాగార్డు పోలీసులు, కేశవపట్నం పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించి, శాంతియుతంగా హరీష్



అంత్యక్రియకు పటిష్ట చర్యలు తీసుకున్నారు. కాగా పెద్ద కుమారుడు తన తండ్రి రవి చితికి నిప్పంటించారు.

# న్యాణమైన బొగ్గును అందించే 10వ గనిని ముసి పురుడు పోసిన ఏల్‌పిపిలో ఇష్టారాజ్యం

### కార్మికుల ప్రాణాలకు రక్షణేక్కడా.? మాస్టరు ఒకచోట విధులు ఒకచోట అధికారుల పాత్రలో అంతర్యమేంటో.?

*రామగిరి-ప్రభాతవార్త*

న్యాణమైన బొగ్గును అందించే 10వ గనిని ముసిన అధికారులు ఏఎల్‌పిని పురుడు పోశారు. దేశంలోనే అతిపెద్ద ప్రాజేక్టు అడ్రియా లాంగ్ వాల్ ప్రాజేక్టు (ఏఎల్‌పి) ఈ ప్రాజేక్టులో ఎవరి ఇష్టారాజ్యం వారిదేనా.? అనే అనుమానాలు కార్మికులోంచి కార్మిక సంఘాల్లోంచి నిత్యం అనేక గుసగుసలు గుప్పుమంటున్నాయి. అంతే కాకుండా అతి పెద్ద గని పేరుగాయించి ఏఎల్‌పి గని ఇది ప్రారంభంలో తన సత్తానును చాటి అనుకున్న లక్ష్యం కంటే రెటింపు ఉత్పత్తిని తీసి అవార్డులను అందుకున్న గని, దీనిలో ఇప్పుడు ఉత్పత్తి పక్కన పెడుతే నష్టాలే అంతే కాకుండా ఇందులో నిత్యం జరిగే పనులు లాభం ప్రవేట్ కాంట్రాక్టర్లాకా.? లేకా సంస్థకా.? ఎవరి సౌలభ్యం కొరుకు, ఎవరి కనుసన్నల్లో గనిలో పనులు జరుగుతున్నాయో పర్మినెంట్ కార్మికులకు అంతు పట్టడం లేని ప్రశ్నలు వెలువడుతున్నాయి. న్యాణమైన బొగ్గును అందించే 10వ గనిని ముసి ఏఎల్‌పిని ప్రతిపాదించారు. ఎదో విరగదీస్తాం.. అనే విరవిగిన అధికారులు ఏఎల్‌పి నష్టాల బాటలో ప్రయణిస్తున్న చేతులు ముడుసుకొని కుర్చున్నారని, అంతే కాకుండా ఏఎల్‌పిలో నిత్యం పని చేయ్యాల్సి న కార్మికులను ఎలాంటి డిప్యూటేషన్ల లేటర్లు లేకుండా, ప్రత్యేక పర్మిషన్లు లేకుండా, సీనియర్లును అండర్ గ్రౌండ్‌లోకి దించి విధులను చేపిస్తున్న అధికారులు నూతనంగా ఉద్యోంగంలో చేరిన బదిలి వర్కర్లును రాజక్రీయా క్రీడాలో (వివిధ ప్రలోబాల్లో.?) మునుగుతున్న అధికారులు గత కొన్ని నెలలుగా మారో చోటికి సర్ఫస్ విధులకు అనుభవంలేని విధుల నిర్వహణ కార్మికుల ఆరోగ్యంను కాపాడే ఆసుపత్రిల్లోకి విధుల నిర్వహణకు పంపించి విధులను నిర్వహింస్తూ కార్మికుల ప్రాణాల రక్షణలు కరువైతున్నాయని పలువురు కార్మికులోంచి, వివిధ కార్మిక సంఘాల్లోంచి విమర్శలు గుప్పుమంటున్నాయి. మాస్టరు ఒకచోట కార్మికుల విధులు ఒకచోట అధికారుల పాత్రలో అంతర్యమేంటో.? ఎవరి సౌలభ్యంమేంటో.? అంతే కాకుండా ఏల్‌పిపిలో ఇష్టారాజ్యంగా ఎవరు వ్యవహరింస్తున్నారో.? ఏం జరుతుందో.? కార్మికుల పక్షాన మేమున్నాం అని వీర్రా గుర్తింపు సంఘం నాయకులు ఏం చేస్తున్నారో.? మళ్ళీ చూద్దాం.!




## పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలకు బస్తీ దవాఖాన

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో, ప్రబాతవార్తః*

జగిత్యాల జిల్లా పట్టణ టిఆర్‌నగర్‌లో బస్తీ దవాఖానను ప్రారంభించి అనంతరం వార్డుకు చెందిన 99 మంది లబ్దిదారులకు మంజూరైన ఆసరా పింఛన్లు,3 గురు ఆడ బిడ్డలకు షాదిముబారక్ పథకం ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత సీఎం కెసిఆర్ ఆలోచన మేరకు నిరుపేదల ముంగిటికే వైద్యం అందించేందుకు బస్తీ దావఖాన లకు శ్రీకారం చుట్టారని,ఇందులో ఒక డాక్టర్,ఒక నర్సు,అనుభంద సంస్థలతో సేవలు అందిస్తున్నారని అన్నారు.ఎలాంటి రోగానికైన ఈ దవాఖానలో మందులు అందిస్తారని,అవసరమైన వారికి రక్త నమూనాలు సేకరించి తెలంగాణ డయాగ్నోస్టిక్‌కి పంపి పరీక్షలు కూడా చేస్తారన్నారు.ఎమ్మెల్సీ కవిత ఒక సారి ఇక్కడికి వచ్చినప్పుడు దావఖాన కావాలని దరఖాస్తు వచ్చిందని,కొంత ఆలస్యం అయిన కూడా మంచి బస్తీ దవాఖాన ఏర్పాటు చేశామని,అన్ని కుల మత ప్రాంత వర్గాలకు అండగా తెలంగాణ ప్రభుత్వం ఉందని అన్నారు.రాష్ట్రానికి ఒక ఆదర్శ వంతమైన తారక రామ పార్క్ ఇక్కడ ఏర్పాటు చేశామని,హైదరాబాద్ కార్పోరేషన్ కార్యాలయం లో దీని చిత్రం ఉందని,ఫారెస్టు అధికారులు కృషి అని అన్నారు.కరోనా క్లిష్ట పరిస్థితుల్లో కూడా టిఆర్ నగర్‌కు సరుకులు,1500 నగదు ప్రభుత్వం ద్వారా అందజేశారు అని గుర్తు చేశారు.అన్ని మతాల వారికి గౌరవ ప్రదమైన అంత్యక్రియలు నిర్వహించడానికి ఏర్పాటు చేశామని అన్నారు.ఏవైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అరుణశ్రీ,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,స్థానిక కౌన్సిలర్ చాంద్ పాషా,డిఎమ్‌ఎచ్‌ఓ శ్రీధర్,కమిషనర్ స్వరూపరాణి,డిఇ రాజేశ్వర్,పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,కౌన్సిలర్‌లు,నాయకులు,వైద్య అదికారులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



## కెమెరా క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

*కోరుట్ల, ప్రభాతవార్త*

పట్టణంలోని జిఎస్.గార్డెన్స్‌లో కోరుట్ల కెమెరా క్లబ్ 2022-24 సంవత్సరానికి గానూ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో అధ్యక్షునిగా శికారీ దత్త్రాద్రి, ప్రధాన కార్యదర్శిగా అంగరి వంశీకృష్ణ, కోశాధికారి కటుకం శివకుమార్‌లు గెలుపొందారు. ఈ సందర్భంగా నూతనాధ్యక్షుడు దత్త్రాద్రి మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధికి పాటుపడుతూ, ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ, ప్రస్తుత పరిస్థితుల్లో ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామి ఇచ్చారు. ఈ కార యృక్రమంలో ఫోటోగ్రాఫర్లు ఎక్కల్‌దేవి శేఖర్ , రుద్ర నాగరాజు, తాటికొండ ప్రహ్లద, అల్లె ఆనంద్, కొక్కుల మురళి, ఆడెపు శ్యామ్, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## సిఎం పర్యటన నేపథ్యంలో భారీ బందోబస్తు

*కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పర్యటన నేపథ్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన జిల్లా అధికారుల సముదాయ ప్రాంగణాన్ని, జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభించడానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో రోడ్డు మార్గం ద్వారా కరీంనగర్ నుంచి పెద్దపల్లికి వెళ్తుండడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ ఈ భద్రత ఏర్పాటును పర్యవేక్షించారు.

## బీరుసానిలో ఘనంగా గోపాల కాలువలు

*బుగ్గారం, ప్రబాతవార్తః*

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం బీరుసాని గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ముగింపు వేడుకల్లో భాగంగా గోపాల కాలువలు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కృష్ణుని,గోపికల వేశాదారణలతో భజన,నృత్యాలతో అలరించారు.అనంతరం కృష్ణుడు వెన్న దొంగిలించే ఘట్టాన్ని ఆవిష్కరించారు.గ్రామ శ్రేయస్సు కొరకు ప్రతి ఏటా ఈ వేడుక నిర్వహించడం ఇక్కడ ఆనవాయితిగా వస్తుంది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్,ప్రజలు పాల్గొన్నారు.

# సంక్షేమంలో దేశంలోనే నంబర్‌వన్ తెలంగాణ

### ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శం

### ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో, ప్రబాతవార్తః*

జగిత్యాల పట్టణ 6,7,8,9 వార్డుల లబ్దిదారులకు నూతనంగా మంజూరైన 191 ఆసరా పెన్షన్ కార్డులను జగిత్యాల పట్టణ వికెబి ఫంక్షన్ హాల్‌లో లబ్దిదారులకు అందజేసి అనంతరం వార్డులకు చెందిన ఇద్దరు లబ్దిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులు,13 మంది ఆడబిడ్డలకు 13 లక్షల రూపాయలు విలువగల కళ్యాణలక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్.ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో 56 వేల మందికి పింఛన్లు అందిస్తున్నామని ఏటా 12 వేల కోట్ల బడ్జెట్ నుండి ఇంకా పెరిగే అవకాశం ఉందని,సంపద పెంచు పేదలకు పంచు అనే విధంగా ముఖ్యమంత్రి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని అన్నారు.పెన్షన్ లను వారు తమ గ్రామ,వార్డు,పట్టణంలలో ఖరు ్చ చేసా ్తరని అంటే మన సంపద మనకే చెందుతుందని అన్నారు.2500 కొత్త పెన్షన్‌లలో దాదాపు 6.5 కోట్లు వరకు అదనపు నిధులు వస్తాయని అన్నారు.బీద మద్య తరగతి ప్రజల నుండి ప్రభుత్వ అధికారుల వరకు అందరికీ అత ్యదిక జీతాలు పెన్షన్ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు.అన్ని వర్గాలకు అండగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.నేడు రూపాయి విలువ పతనం అయిందని దేశం విలువ కూడా తగ్గిందని కారణం కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణం అని అన్నారు.రాష్ట్రానికి రావాల్సి న అప్పులు,నిధులు రానీయకుండా కేంద్రం అడ్డుపడుతుంది అని ఆరోపించారు.జగిత్యాల పట్టణంలో పార్కు,మార్కెట్‌లు ,డివైడర్‌లు ,హరితహారం,రహదారులు,పైప్‌లైన్,జిల్లా గా చేయడం,మెడికల్ కాలేజ్,వైకుంఠదామం,మిని టాంక్ బండ్,చెరువుల అభివృద్ధి,గురుకుల పాఠశాలలు,అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌దే అని అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కమిషనర్ స్వరూపరాణి,పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్,జిల్లా కౌన్సిలర్ ఫోరం అధ్యక్షులు పంబాల రామ్ కుమార్,స్థానిక కౌన్సిలర్ కొలగాని ప్రేమలత సత్యం,రేణుక మొగిలి,మల్లవ్వ తిరుమల్లయ్య,శ్రీలత రామ్మోహన్ రావు,ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రావు,ఉపాద్యాక్షులు దుమాల రాజ్‌కుమార్,రామాలయం చైర్మన్ నరేష్,నాయకులు సమిండ్ల శ్రీనివాస్,జేడి,ఆరుముల్ల పవన్,లచ్చన్న,నీలి ప్రతాప్,మాజీ కౌన్సిలర్ భూమా గౌడ్,ఆవారి గంగాధర్,కార్మిక విభాగం శెట్టి శ్రీనివాస్,కూతురు శేఖర్,రాష్ట్ర కౌన్సిలర్ ఫోరం ఉపాధ్యాక్షులు బోండ్ల జగదీష్,కౌన్సిలర్‌లు కుసరి అనిల్,అవారి శివ కేసరి బాబు,పిట్ట ధర్మరాజు,కూతురు రాజేష్,కోరే గంగమల్లు,చుక్క నవీన్,తోట మల్లికార్జున్,కో ఆప్షన్ శ్రీనివాస్,వజ్రమ్మ, అంజాగౌడ్, అధికారులు ,ప్రజలు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# కమీషనర్ సారూ... పేదల కడుపు కొట్టకండి

**-- 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్**





*జమ్మికుంట, (ప్రభాత వార్త):*
కమీషనర్ సారూ... మీరు పేదల కడుపు కొట్టవద్దని శ్రీపతి నరేష్ గౌడ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.... కూరగాయాల చిరు వ్యాపారులను బ్రిడ్జీ కింద ఉన్న వారిని గాంధీ చౌరస్తాలో ఉన్న షట్టర్లో ఉన్న వాళ్ళను బెదిరించి తరలించడం అన్యాయం చేశారని అన్నారు. అయ్యా కమీషనర్ సారు కూరగాయాల మార్కెట్ను కూల్చడం వలన రూమ్ల్లో ఉండిపోయిన చిరు వ్యాపారుల సరుకులు, కాంటాలు వారికి బకాయిలు ఉన్న చిట్టీలు అన్ని పోయాయి. వారికి నష్టపరిహారాన్ని కట్టించాలని రెండు రోజుల నుండి తమరికి విన్నవించుకున్న ఇప్పటి వరకు స్పందించలేదు కానీ బ్రిడ్జీ కింద ఉన్న కూరగాయాల అమ్మేవారిని నిర్లక్ష్యంగా ఉన్న పలంగా బెదిరించి పంపియడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. మీరు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, కూరగాయాలకు మార్కెట్కి వెళ్ళలేని వృద్దులు, వికలాంగులు వారికి దగ్గరలో ఉన్న చిరు వ్యాపారుల దగ్గర తెచ్చుకుంటారు కానీ మీరు వారిని కూడా తరలించారు. పాత మార్కెట్ కూల్చి దానికి వెనకాల ఉన్న గద్దెలను సులభ్ కాంప్లెక్స్ ను కూడా మీరు కూల్చారు. లక్షల రూపాయల ప్రజాధనాన్ని నేలమట్టం చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్కి ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

# సీనియర్ సిటిజన్స్కి మెడ, నడుము పట్టీల

**- సొంత ఊరికే సేవ చేయడం అదృష్టం**

**- డాక్టర్ రజిని**



*తంగళపల్లి, (ప్రభాతవార్త) :*
తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో కరీంనగర్కు చెందిన ఆర్థో డాక్టర్ బంగారు స్వామి గైనకాలజిస్టు డాక్టర్ బంగారు రజిని ప్రియదర్శినిలు వంద మంది సీనియర్ సిటిజన్ సభ్యులకు నడుము పట్టీలు, మెడ పట్టీలు మోకాళ్ల పటీ ్టలను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రజిని మాట్లాడుతూ సొంత ఊరికి సేవ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. మా తండ్రి ఎప్పుడూ చీర్లవంచ గ్రామం గురించి చెప్తూ ఉంటారని గుర్తు చేసుకున్నారు. ఈ విధంగా సీనియర్ సిటిజన్స్ ని గ్రామస్తులను కలవడానికి నన్ను ఆహ్వానించిన జక్కుల నాగరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. 20 సంవత్సరాల క్రితం కరీంనగర్లో రేనీ హాసి ్పటల్ ప్రారంభించి నాణ్యమైన వైద్యాన్ని అందిస్తూ ఆర్థో మరియు స్త్రీల వైద్యుల నిపుణులతో అనేక సేవలను అందిస్తున్నామని వెల్లడించారు. అందరి ఆశీర్వాదంతో నెంబర్ వన్ స్థానంలో రేనీ హాస్పిటల్ ఉందని తెలిపారు. మన గ్రామంలో ఏ అవసరం వచ్చినా డాక్టర్ బంగారు స్వామి, నేను అండగా ఉంటామని తెలిపారు. అనంతరం జక్కుల నాగరాజు యాదవ్ మాట్లాడుతూ మన గ్రామంపైన ప్రేమతో నేను అడుగగానే 80 వేల రూపాయలతో వీటన్నింటిని సీనియర్ సిటిజన్లకు ఇవ్వడానికి వచ్చిన డాక్టర్ రజిని, డాక్టర్ బంగారు స్వామిలకు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ కి చేయూతనందించిన డాక్టర్లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కుల రవీందర్, ఉపసర్పంచ్ బ్రహ్మం, టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జక్కుల నాగరాజు యాదవ్, బియ్యల కొండల్రావు, వార్డు సభ్యులు మల్లేశం, బాబు, శ్రీకాంత్, కమలాకర్రావు, బిమ్మరి దేవయ్య, బిమ్మరి స్వామి, అంజయ్య, లోకేష్, రమేష్, మహేష్, బాలకృష్ణన్, వెంకటేశ్, అంజి, మధు, సీనియర్ సిటిజన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మండల రెడ్డి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం...

**- మండల రెడ్డి సంఘం అధ్యక్షుడిగా రాంరెడ్డి**



*తంగళపల్లి, (ప్రభాతవార్త) :*
తంగళపల్లి మండల రెడ్డి సంక్షేమ సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. మండల రెడ్డి సంఘం అధ్యక్షుడిగా ఏసిరెడ్డి రాంరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇందులో మండల ఉపాధ్యక్షులుగా కల్లెపల్లి తిరుపతిరెడ్డి, ఆసాని లావణ్య, ప్రధాన కార్యదర్శిగా ఏరెడ్డి వెంకట్రెడ్డి, కార్యదర్శులుగా దోర్నాల సంజీవరెడ్డి, గనువ మానస, కోశాధికారిగా ఇట్టిరెడ్డి శ్రీనివాస్రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా ఆసాని బాపురెడ్డి, ప్రచార కార్యదరి ్శగా ధర్మారెడ్డి రాములు, ఈసీ మెంబర్గా డి.బాపురెడ్డి, ఎగుమామిడి సరిత, ఆసాని ప్రవీణలు ఏకగ్రీవంగా నియామకమయ్యారు. ఈ ఎన్నికలను అధికారికంగా ఎన్నికల అధికారి ఎద్దుల హన్మంతరెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు కూర అంజిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పూర్మాని రాంలింగారెడ్డి, ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎగుమామిడి కృష్ణారెడ్డి, సిరిసిల్ల టౌన్ రెడ్డి సంఘం అధ్యక్షులు మడుపు విజయభాస్కర్రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు ఎడమల భూపాల్రెడ్డి, మాజీ అధ్యక్షులు కూర శంకర్రెడ్డి, ఎడమల తిరుమలరెడ్డి, తంగళపల్లి అధ్యక్షులు ఎడమల బాలిరెడ్డి, సింగిరెడ్డి ముత్యంరెడ్డి, దోర్నాల జయరాంరెడ్డి, అబ్బతి అనిల్రెడ్డి, బొంగరపు జనార్ధన్రెడ్డి, ఎన్నికల సహాయ అధికారులు దోర్నాల భూపాల్రెడ్డి, కూతురు కరుణాకర్రెడ్డి, మాదిరెడ్డి రవీందర్రెడ్డి, కడదూరి మల్లారెడ్డి పాల్గొన్నారు.

# మానాల అభయాంజనేయ ఆలయానికి రంగులు వేయించిన భక్తుడు



*రుద్రంగి, (ప్రభాతవార్త) :*
రుద్రంగి మండలం మానాల అటవీ ప్రాంతంలో స్వయంభూగా వెలిసిన గండి అభయాంజనేయస్వామి ఆలయానికి ఆదివారం నాడు వేములవాడకు చెందిన టిఆర్ఎస్ నాయకులు, వ్యాపారి మాడిశెట్టి కృపాల్ రంగులు వేయించారు. శ్రావణమాసం సందర్భంగా ఆలయ గర్భగుడిలో మూలవిరాట్, ఆలయానికి రంగులు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంభూగా వెలిసిన గండి అభయాంజనేయస్వామి భక్తుల కోరికలు తీర్చే ఇలవేల్పని, శ్రావణమాసంలో పెద్ద ఎత్తున భక్తులు ఇక్కడకు వచ్చి మొక్కులు చెల్లిస్తారని అన్నారు. అలాగే రుద్రంగి మండలం తీన్మార్ మల్లన్న సభ్యుడు గసికంటి అరుణ్ కల్లు అడ్డిన కార్మికులకు తనవంతు సహాయం అందించారు.

# పురాతన ఆలయ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్న ప్రజలు



*జమ్మికుంట, (ప్రభాత వార్త):*
శ్రీరామ నామ సంకీర్తన, శ్రీ చెన్నకేశవ గోవిందా..!! గోవిందా...!!! అనే పదాన్ని అనుసరిస్తూ పురాతన ఆలయ పున: నిర్మాణం పనుల్లో ప్రజలు, స్వాములు భాగస్వామ్యం అవుతున్నారు. పాత ఆబాది జమ్మికుంటలోని పురాతన దేవాలయమైన శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం శిధిలావస్థలో ఉన్న (1100) సంవత్సరాల క్రితం దేవస్థానానికి జీర్ణోద్ధారణ, భూమి పూజ కార్యక్రమం అనంతరం నూతన ఆలయ నిర్మాణంపై ప్రజలు పదం పదం కలుపుతూ ఆలయ నిర్మాణ పనులను, భాగస్వామ్యం అవుతూ, దిగ్విజయంగా పూర్తి చేస్తున్నారు. గత మూడు రోజుల నుండి ఆలయ నిర్మాణ పనులు చురుకుగా కొనసాగిస్తూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

## టెక్స్టైల్ పార్కులో మూతపడుతున్న పరిశ్రమలు

**- తరలిపోతున్న పవర్లూమ్స్**

**- సబ్సిడీలతో పరిశ్రమల ఏర్పాటు చేసిన యజమానులు**

*తంగళపల్లి, (ప్రభాతవార్త) :*



తంగళపల్లి మండలం టెక్స్టైల్ పార్కులో పరిశ్రమలు మూతపడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీలతో ఏర్పాటు చేసిన పవర్లూమ్స్ వేరే చోటుకు తరలిపోతున్నాయి. పార్కులో మొత్తం 232 పరిశ్రమలు ప్రారంభించి దాదాపు 7 వేల మంది కార్మికులకు ఉపాధి లక్ష్యంగా ఏర్పాటు చేశారు. టెక్స్టైల్ పార్కులో ప్రారంభించిన 111 పరిశ్రమలకు గాను 62 పరిశ్రమలు మాత్రమే ఉత్పత్తి కొనసాగిస్తూ కార్మికులకు పాధి అందిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వ ఆర్డర్లు ఉన్నప్పుడు మాత్రమే ప్రభుత్వ ఆర్డర్లు లేనప్పుడు 40 యూనిట్లు మాత్రమే నడుస్తున్నాయి అని తెలిపారు. టెక్స్టైల్ పార్కులో ప్రస్తుతం నడుస్తున్న పరిశ్రమలకే విద్యుత్ రీయంబర్స్ మెంట్ అందించాలి అని అన్నారు. మూతపడ్డ పరిశ్రమలను మళ్లీ ప్రారంభించిన తర్వాతనే విద్యుత్ రీయంబర్స్ మెంట్ అందించాలని డిమాండ్ చేశారు.

పార్కులో ప్రస్తుతం నడుస్తున్న పరిశ్రమలలో కూడా సగంపైగా అనధికారికంగా ఒప్పందం చేసుకుని ఇతరులకు అమ్ముకున్న వైనం కనిపిస్తుందని అన్నారు. ఒకప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోనే మొట్టమొదటిది సిరిసిల్ల టెక్స్టైల్ పార్కుల అందులో రాష్ట్ర చేనేత జౌళిశాఖ-పరిశ్రమల శాఖ మంత్రి కేటిఆర్ సొంత నియోజకవర్గంలో ఇంత జరుగుతున్నా పట్టించుకోని అధికారులు, పర్యవేక్షించని మంత్రి కేటిఆర్ అని పేర్కొన్నారు.

టెక్స్టైల్ పార్కులో స్వయంగా మంత్రి కేటిఆర్ చేతుల మీదుగా క్యాంటీన్ ప్రారంభించి దాదాపు 2 సంవత్సరాలు అవుతున్నా అందుబాటులోకి రాలేదని తెలిపారు. ఇప్పటికైనా తను ప్రాతినిధ్యం వహిస్తున్న సొంత నియోజకవర్గం చేనేత జౌళిశాఖ- పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న కేటిఆర్ వెంటనే సిరిసిల్ల టెక్స్టైల్ పార్కును సందర్శించి, సమీక్షించి టెక్స్టైల్ పార్కులో మూతపడుతున్న పరిశ్రమలను తెరిపించే విధంగా, కొత్త పరిశలు ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టి కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా కృషిచేయాలని పార్కు కార్మికులు కోరుకుంటున్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ బాధిత మృతునికి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ ధర్నా

**- కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్**

**- ధర్నాలో పాల్గొన్న రాజ్‌ఠాకూర్, అడ్లూరి లక్ష్మణ్ అరెస్ట్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్‌సిఎల్)లో బాధిత కార్మికుడు మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్న ముంజ హరీష్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆయన భార్య, బిడ్డలను ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఆదివారం గోదావరిఖని చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, మాజీ జడ్పిపిపి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంట్రాక్టు కార్మిక ఉద్యోగానికి పర్మినెంట్ ఉద్యోగాలు ఇస్తామని కార్మికులను మభ్య పెట్టి లక్షలాది రూపాయలు వసూలు చేసి ఏడాది తిరగక ముందే ఆ ఉద్యోగం నుంచి తొలగించడం వల్ల కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ తమ డబ్బులు తమకు చెల్లించాలని న్యాయంగా కోరుతున్నారని వారన్నారు. గత 8 నెలల కాలంగా జరుగుతున్న ఈ అక్రమ వసూళ్లపై ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ నైతిక బాధ్యత వహించి మోసపోయిన కార్మికులకు డబ్బులు వాపసు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తన బంధువులు, అనుచరులతోటి కార్మికులను మభ్య పెట్టి డబ్బులు వసూలు చేసిన దందాలో ఎమ్మెల్యేకు భాగస్వామ్యం ఉందని వారు ఆరోపించారు. ఈ విషయమై వెంటనే నిరుద్యోగ యువకులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీని విమర్శిస్తూ వారు నినాదాలు చేశారు. దాదాపు అరగంటకు పైగా జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలోకి సిఐ గంగాధర రమేష్ బాబు రంగ ప్రవేశం చేసి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లను అరెస్ట్ చేశారు. ఈ ధర్నాలో మహంకాళి స్వామి, బొంతల రాజేష్, కాల్వ లింగ స్వామి, యువజన కాంగ్రెస్, ఐఎన్‌టియుసి, ఎన్ఎస్‌యుఐ, మహిళా కాంగ్రెస్ నాయకులున్నారు.



# ఆర్ఎఫ్‌సిఎల్ కార్మికులకు న్యాయం చేస్తాం

**- శవ రాజకీయాలు చేయకండి**

**- టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఆర్ఎఫ్‌సిఎల్ బాధిత కార్మికులకు, మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడ్డ ముంజ హరీష్ కుటుంబానికి తగిన న్యాయం చేస్తామని, కార్మికులందరికీ అండగా ఉంటామని టిబిజికెఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య అన్నారు. ఆదివారం ఉదయం టిబిజికెఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆర్ఎఫ్‌సిఎల్ బాధితులకు న్యాయం చేయాలన్న ఉద్దేశ్యంతో స్థానిక ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గత రెండు రోజులుగా బాధిత కార్మికులందరిని పిలిచి వివరాలను సేకరిస్తున్నారని, ఈ విషయంలో ఏ ఒక్కరికి కూడా అన్యాయం జరగకుండా టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే తగిన చర్యలు తీసుకుంటున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలనే రాజకీయాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రేవంత్ రెడ్డి లాంటి వారు ఆర్ఎఫ్‌సిఎల్ సమస్యపై వ్యాఖ్యలు చేయడం, మంత్రి, ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఆయన ఖండించారు. తామంతా కార్మిక క్షేత్రం నుంచి వచ్చామని, మోసపోయిన కార్మికులందరికి సరైన న్యాయం చేస్తామని, ఈ విషయాన్ని ప్రతిపక్ష పార్టీలు కావాలనే రాద్ధాంతం చేస్తున్నాయని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో టిబిజికెఎస్ నాయకులు గండ్ర దామోదర్ రావు, పర్లపల్లి రవి, ఎట్టం క్రిష్ణ, కె.బాలయ్య, సంపత్, గుడి రమేష్ రెడ్డి, ఎ.రాజిరెడ్డి, శ్రీనివాస్ తదితరులున్నారు.



# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన కానిస్టేబుల్స్ ప్రిలిమినరీ పరీక్ష

**పరీక్ష కేంద్రాలను సందర్శించి,**

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ సింధూ శర్మ ఐపిఎస్**

*జగిత్యాల బ్యూరో, ప్రబాతవార్త:*

జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కానిస్టేబుల్స్ ప్రిలిమినరీ రాత పరీక్ష ప్రశాంతంగా నిర్వహించబడినట్లుగా జిల్లా ఎస్పీ సింధూ శర్మ తెలిపారు. రాష్ట్ర పోలీస్ నియామక బోర్డ్ ద్వారా కానిసే బుల్స్ ఉద్యోగాల నియామకాల్లో భాగంగా ఆదివారం జిల్లాలో 30 పరీక్షా కేంద్రాల్లో ఉదయం 10:00గం నుండి మధ్యాహ్నం 1:00గం వరకు నిర్వహించిన ప్రిలిమినరీ వ్రాత పరీక్షకు 8703 మంది దరఖాస్తు చేసుకోగా, ఇందులో 7949 మంది అభ్యర్థులు రాత పరీక్షకు హాజరుకాగా 754 మంది గైర్హాజరు అయినారు, సుదూర ప్రాంతాల నుండి పరీక్ష వ్రాసేందుకు నగరానికి వచ్చిన అభ్యర్థులు సరైన సమయంలో చేరుకునేందుకు జిల్లా పోలీసుల ఆద్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ వ్రాత పరీక్ష సందర్భంగా జిలా ఎస్పీ సింధూ శర్మ పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి, పరీక్ష జరుగుతున్న సరళీతో పాటు పరీక్ష కేంద్రాల్లో జరుగుతున్న సరళీతో పాటు పరీక్షా కేంద్రాల్లో బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# శ్రీ చైతన్య పాఠశాలలో కన్నుల పండుగగా ఫుడ్‌ఫెస్ట్

*జగిత్యాల బ్యూరో, ప్రబాతవార్త:*

ఆహా ఏమి రుచి తినరా మైమరచి అంటూ తింటున్నారు ఆ పాఠశాలకు వచ్చిన సందర్శకులు. ఈ జన్మమే రుచి చూడడానికి దొరికెరా అంటూ ఆస్వాదిస్తున్నారు. జగిత్యాల జిల్లా స్థానిక కృష్ణానగర్‌లో శ్రీ చైతన్య పాఠశాలలో కన్నుల పండుగగా ఫుడ్‌ఫెస్ట్ ఘనంగా నిర్వహించడం జరిగింది. బిన్నత్వంలో ఏకత్వానికి నిలయమైన భారతదేశంలో వివిధ రాష్ట్రాలలోని ఆహార అలవాట్లు, సాంప్రదాయ వంటకాలు చూడ చక్కగా ప్రదర్శించారు. శ్రీ చైతన్య విద్యార్థులు ఆ వంటకాలతో పాటు ఆ ప్రాంత ప్రజల వేశాదారణతో అదనపు శోభను తీసుకువచ్చారు. ఆ చిన్నరులు వంటకాలను రుచి చూస్తూ మైమరచిపోయారు. మన దేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతి, సాంప్రదాయాలు కలిగిన ఆహారపు అలవాట్లు, రుచులు విదా ్యర్థులకు తెలియజేయలన్న లక్ష్యంతో ఫుడ్‌ఫెస్ట్ నిర్వహించామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థుల తల్లిదండ్రుల కృషి మరువలేనిదని పాఠశాల ప్రిన్సిపల్ సచిన్ అన్నారు.



# ఎస్ఐ ఔదార్యం..

**- కానిస్టేబుల్ పరీక్షకు హాజరైన విద్యార్థి**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



కానిస్టేబుల్ పరీక్షకు హాజరయ్యేందుకు వచ్చిన ఓ విద్యార్థి పట్ల తంగళపల్లి ఎస్ఐ పి.లక్ష్మారెడ్డి ఔదార్యం చూపడంతో సదరు విద్యార్థి ఎలాంటి ఇబ్బంది లేకుండా పరీక్ష రాయగలిగాడు. తంగళపల్లి మండలం మైనారిటీ జూనియర్ కళాశాలలో ఆదివారం నాడు కానిస్టేబుల్ ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ నిర్వహించారు. ఇట్టి పరీక్షకు హాజరయ్యేందుకు వచ్చిన ఓ విద్యార్థి హాల్ టికెట్‌తో పాటు ఫోటో మర్చిపోవడంతో సిబ్బంది లోనికి అనుమతించలేదు. దీంతో అక్కడే ఉన్న సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్ విషయం తెలుసుకొని వెంటనే చరవాణి ద్వారా ఫోటో స్టూడియోకు ఫోన్ చేసి రెండు నిమిషాల్లో ఫోటో తెప్పించి విద్యార్థికి ఎగ్జామినేషన్ హాల్లోకి పంపించే ఏర్పాట్లు చేశారు. ఇందుకు సకాలంలో స్పందించి ఇందుకు సహకరించిన ఎస్ఐ లక్ష్మారెడ్డి, హోంగార్డు తిరుపతిలకు విద్యార్థితో పాటు పలువురు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 1న సాంస్కృతిక కళాసంస్థల కళాకారుల సమావేశం

*వేములవాడ, ప్రభాతవార్త :*

సెప్టెంబర్ 1వ తేదీన సాంస్కృతిక కళాసంస్థల కళాకారుల సమావేశం నిర్వహించనున్నట్లు వేములవాడ నృత్యకళానికేతన్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యెల్లా పోశెట్టి తెలిపారు. నృత్యకళానికేతన్ నందు సంస్థ అధ్యక్షులు గంగ శ్రీకాంత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యెల్లా పోశెట్టి మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థలో సెప్టెంబర్ 1వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు జిల్లా కళాకారుల సమావేశం జరుగుతుందన్నారు. అదేవిధంగా నూతనంగా జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య.. తెలంగాణ రాష్ట్రం బ్యానర్‌ను ఆవిష్కరిస్తారని తెలిపారు. దీంతో పాటు జిల్లా అడహక్ కమిటీ, మండల కన్వీనర్‌ల ఎన్నిక జరుగుతుందని, కళాకారులందరూ ఇట్టి సమావేశంలో పాల్గొనాలని కోరారు. మహాభారత కళా సంస్థల జిల్లా అధ్యక్షులు బొడ్డు రాములు మాట్లాడుతూ జిల్లాలోని కళాకారులు అందరూ కలిసి కళను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, కళాకారులు వారాల దేవయ్య, వైఎస్ శర్మ, బుర్రి శంకరయ్య, గజ్జెల సాయిలు, తూము ముకుందం, పత్తిపాక మల్లయ్య, దొంగారి లక్ష్మీరాజం, ధర్మపురి లస్మయ్య, గరిగంటి చంద్రయ్య, శావనపెల్లి శ్రీనివాస్, కల్లెడ నర్సయ్య, కాసారపు లక్ష్మణ్, యెగ్గరి సత్యనారాయణరావు, బెంద్రం తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నార

# 31 నుండి రాజన్న ఆలయంలో గణేష్ నవరాత్రోత్సవాలు

*వేములవాడ, ప్రభాతవార్త :*

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దేవస్థానంలో ఈ నెల 31వ తేదీ బుధవారం నుండి గణేష్ నవరాత్రి ఉత్స వాలు నిర్వహించనున్నారు. 31వ తేదీ బుధవారం నాడు వినాయక చవితి సందర్భంగా ఆలయ నాగిరెడ్డి మంటపంలో ఉదయం 9.15 ని.లకు పుణ్యాహవచనం, అఖండ దీపారాధన, సిద్ధిబుద్ధి వినాయక ప్రతిష్ట, సాయంత్రం 4 గంటలు శమంతకోపాఖ్యానం నిర్వహిస్తారు. నవరాత్రోత్స వాలలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం అభిషేకం, అర్చనలు, సాయంత్రం గణేష్ పురాన ప్రవచనం జరుగుతుంది. సెప్టెంబర్ 6వ తేదీ భాద్రపద శుద్ద ఏకాదశి మంగళవారం నాడు ఉదయం 9 గంటలకు మహాగణపతి మూలమంత్ర హవనం, సాయంత్రం 7.15 నిమిషాలకు శ్రీలక్ష్మీగణపతి స్వామివారికి మహాపూజ నిర్వహిస్తారు. 7వ తేదీ భాద్రపద శుద్ధ ద్వాదశి బుధవారం నాడు హవనానంతరం ఉదయం 11-15 నిమిషాలకు పూర్ణాహుతి జరుగుతుంది. రాత్రి 7.10 ని.లకు పెద్దసేవ ఊరేగింపు అనంతరం గణేశ్ నిమజ్జనం జరుగుతుంది. వినాయకచవితి నాడు స్వామివారికి నిత్యకళ్యాణం ఉండదని ఆలయ అధికారులు తెలిపారు.

# ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులకు అండగా మేమున్నాం

**- మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు**

**- స్పష్టం చేసిన రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**




**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సిఎల్) బాధితులకు అన్ని రకాలుగా తాము అండగా ఉంటామని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఆయన గట్టిగా చెప్పారు. ఆదివారం గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రామగుండం ఎరువుల కర్మాగారం బాధితులను కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు అడ్డుపెట్టుకొని రాజకీయ కుట్రలు చేస్తుందని, ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులను ప్రతిపక్షాలు తప్పుదోవ పట్టి స్తూ వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులకు అండగా మేమున్నాం , వారికి న్యాయం జరిగేంత వరకు ఊరుకునే ప్రసక్తే లేదని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ స్పష్టం చేశారు. ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో ఉద్యోగాల కోసం స్థానిక నిరుద్యోగ యువత దళారుల మాటలకు మోసపోయి ఆర్థికంగా, మానసికంగా చాలా బాధాకరమని అన్నారు. ఈ తరుణంలో ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధిత యువకుడు ముంజ హరీష్ ఆత్మహత్యకు పాల్పడటం చాలా బాధాకరమని అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. యువకుని కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో దళారులను నమ్మి మోసపోయిన బాధితులకు న్యాయం చేసేందుకు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకు రావాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో బాధితులు రెండు రోజుల నుంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంకు వస్తున్నారని, వారికి న్యాయం జరిగేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతిపక్ష నాయకులు కావాల్సుకొని ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులను రాజకీయంగా రెచ్చగొడుతున్నారని, కుట్ర పూరిత మోసాలకు పాల్పడుతున్న ప్రతిపక్ష నాయకులు ఇకనైనా తమ రాజకీయ కుట్రలను మానుకోవాలని, లేని పక్షంలో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులే స్వయంగా వారు ఎవ్వరికీ డబ్బులిచ్చామో చెబుతుంటే, కొంత మంది మాత్రం ఎమ్మెల్యే తీసుకున్నట్లు ప్రచారం చేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మంత్రి, ఎమ్మెల్యే, తెరాసా పార్టీని బదునాం చేసే విధంగా నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో బాధితుడైన ముంజ హరీష్ ఆత్మహత్యకు కారకులుగా పేర్కొన్న గుండు రాజు, చెలుకలపల్లి సతీష్, బొమ్మగాని మోహన్ గౌడ్, బొమ్మగాని తిరుపతిలను టిఆర్ఎస్ పార్టీ నుంచి తొలగించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, జడ్పిటిసి ఆముల నారాయణ, కార్పొరేటర్లు సాగంటి శంకర్, ఇంజపురి పులేందర్, మేకల సదానందం, కో ఆప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి, నాయకులు పిటి.స్వామి, కల్వల సంజీవ్, అచ్చ వేణు, తిరుపతి నాయక్, గుంపుల ఓదెలు, పిల్లి రమేష్, నూతి తిరుపతి, మెతుకు దేవరాజ్, మేడి సదయ్య, తానిపర్తి గోపాల్ రావు, నీరటి శ్రీనివాస్, జాహిద్ పాషా, బొడ్డుపల్లి శ్రీనివాస్, తిరుపతి నాయక్, దీటి బాలరాజు, మెతుకు దేవరాజ్, పిల్లి రమేష్, ఇనుముల సత్యం, నాగభూషణం, శ్రీనివాస్ రెడ్డి, చిప్ప రాజేశం, వీరాలాల్ తదితరులున్నారు.

# నూతన విద్యుత్ సంస్కరణల చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

**- సీపీఎం పార్టీ మనకొండూర్ జోన్ కార్యదర్శి సుంకరి సంపత్**




**మానకొండూర్, ప్రభాతవార్త:** విద్యుత్ అమరవీరుల పోరాట స్పూర్తితో కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన నూతన విద్యుత్ సంస్కరణల చట్టానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఎం పార్టీ మానకొండూర్ కమిటీ ఆధ్వర్యంలో బషీర్బాగ్ విద్యుత్ అమరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జోన్ కార్యదర్శి సంపత్ మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు విధానాల్లో భాగంగా ప్రజలపైన భారాలు మోపుతూ 2000వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 736కోట్ల రూపాయల కరెంటు చార్జీలను పెంచి ప్రజలపై భారాన్ని మోపితే ఆవిధానాలకు వ్యతిరేకంగా సీపీఎం పార్టీ, వామపక్ష పార్టీలు కలిసి సుమారు మూడునెలల పాటు సమరశీల పోరాటాలు నిర్వహించి ఆగస్టు 28వ తేదీన బషీర్బాగులో భారీ ర్యాలీ చేపడితే ఆర్యాలీపై అప్పటి ప్రభుత్వం నియంతృత్వంలో ప్రజా ఉద్యమాన్ని అణిచివేయాలని లాటీలతో కొటించి టీఆర్ గ్యాస్ ప్రయోగించి గుర్రాలతో తొక్కించారని మండిపడ్డారు. ప్రజల సమస్య పరిష్కారమయేంతవరకు పోరాడుతామని సమరశీలతో ముందుకు సాగితే ప్రజలపై తుపాకి తూటాల వర్షం కురిపించిందన్నారు. ఆపోరాటంలో సీపీఎం పార్టీ నాయకులు రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, బాలస్వామి అనే ముగ్గురు నాయకులు వీరమరణం పొందారని, ఈపోరాట ఫలితంగా విద్యుత్ చార్జీల పెంపు విరమించుకోవడం జరిగిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వాన్ని ప్రజలు బుద్ధి చెప్పి గద్దె దించారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మళ్లీ నూతన విద్యుత్ సంస్థల చట్టం పేరుతో ప్రజలపై భారాల మోపేందుకు సిద్ధపడింది. కరెంటు బావిలకు మీటర్ పెట్టాలని ఆదేవింధంగా విద్యుత్ డిస్కొంట్ మొత్తం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని భవిష్యత్తులో విద్యుత్ సంస్థలని ప్రైవేట్ కార్పోరేట్ శక్తులకి అప్పజెప్పి ప్రజలపై మరింత భారం మోపే కుట్రలు ఈకొత్త విద్యత్ సంస్థల చట్టంలో దాగి ఉన్నాయన్నారు. రానున్న కాలంలో బషీర్బాగు అమరవీరుల స్పూర్తితో కొత్త విద్యుత్ సంస్థల చట్టానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రజలు సమరశీలంగా పోరాడాలని సంపత్ పిలుపునిచ్చారు. అప్పుడే మనము విద్యుత్ అమరవీరులకు అర్పించే నిజమైన నివాళులన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు చౌదరి సంపత్, మర్రి పోచయ్య, గట్టు సతీష్, పలవేణి శ్రీనివాస్, కందు తిరుపతి, దత్తు, గంగారం సమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి భవన నిర్మాణానికి నిధులు మంజూరు పట్ల సంబరాలు



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి కోటి 56 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల ఆదివారం టిఆర్ఎస్ పార్టీ నాయకులు టపాసులు పేల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ మాట్లాడుతూ వేములవాడ శాసన సభ్యులు డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు మంత్రి కేటిఆర్, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు సహకారంతో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గడిచిన మూడు సంవత్సరాలలో చందుర్తి మండలానికి వైద్య సదుపాయాలు అందించడంలో ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో 108 అంబులెన్స్‌ను కేటాయించారని, వైద్య సిబ్బంది తక్కువగా ఉన్నదని ఎమ్మెల్యేను కోరడంతోనే జూనియర్ డాక్టర్లతో సిబ్బందిని నియమించారన్నారు. చందుర్తి మండలంలో 6 హెల్త్ సబ్ సెంటర్‌లకు సొంత భవనాలను నిర్మించడం జరుగుతుందని, కరోనా కష్టకాలంలో ప్రజలకు ఇబ్బంది కాకూడదని ఒకవైపు కరోనా టెస్టులు, క్యాంపులు, వ్యాక్సినేషన్ క్యాంపులు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించి నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే రమేష్‌బాబుకు విన్నవించగా 1.56 కోట్లతో ( ఒక కోటి యాభైఆరు లక్షలు) మంజూరు చేయించినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, ఫ్యాక్స్ చైర్మన్‌లు తిప్పని శ్రీనివాస్, జలగం కిషన్‌రావు, మాజీ ఏఎంసి చైర్మన్ పొన్నాల శ్రీనివాసరావు, మాజీ సెస్ డైరెక్టర్ డప్పుల అశోక్, తెరాస పార్టీ మాజీ మండల అధ్యక్షులు మరాటి మల్లిక్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, ఎంపీటీసీలు దారం కావ్యశ్రీ బాల్‌రెడ్డి, పెగ్గర్ల రమేష్‌రావు, సర్పంచులు దుమ్మ అంజయ్య, లక్ష్మీనారాయణ, ఏనుగుల జమున శ్రీనివాస్, రాపెల్లి గంగాధర్, నాయకులు గబ్బర్‌సింగ్, కొమ్ము రమేష్, నగేష్, అజయ్, తిరుపతిరావు, గుడిసె రమేష్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ బండ ప్రకాష్



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని ఆదివారం ఎమ్మల్సీ బండ ప్రకాష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం గావించి స్వామివారి ప్రసాదం అందజేశారు.

# ఆల్ఫోర్స్ ఇ - టెక్నోలో ఘనంగా ఖేల్‌కి జోష్



**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ – టెక్నో స్కూల్‌లో జాతీయ క్రీడ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖేల్ కి జోష్ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ వి. నరేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారతీయ హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చేసన సేవలను గుర్తుచేస్తూ కొనియాడారు. ఖేల్ కి జోష్ క్రీడలతో విద్యార్థులకు చాలా లాభాలు జరుగుతాయని, ప్రత్యేకంగా ధృడ సంకల్పంతో పాటు పోటీ తత్వాన్ని పెంపొందించవచ్చునని తెలిపారు. విద్యార్థులకు ఫుట్ బాల్, టేబుల్ టెన్నిస్, ఖో ఖో, వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్ పోటీలను నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు త్వరలో నిర్వహించబోయే ప్రత్యేక కార్యక్రమంలో బహుమతులను ప్రదానం చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు భాజాపా ఛలో ఆర్‌ఎఫ్‌సిఎల్ పిలుపు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ నాయకులు కౌశిక హరి ఛలో రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్‌ఎఫ్‌సిఎల్)కు పిలుపునిచ్చారు. సోమవారం ఉదయం ఆర్‌ఎఫ్‌సిఎల్ బాధితులకు మద్దతుగా బిజెపి శ్రేణులందరూ కదిలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉద్యోగాలు వస్తాయనే నమ్మకంతో దళారులను నమ్మి మోసపోయిన నిరుద్యోగ యువతకు అండగా నిలవాలని, భారతీయ జనతా పార్టీ పక్షాన ఆయన కోరారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం జరిగే ధర్నా కార్యక్రమానికి బిజెపి శ్రేణులందరూ పాల్గొని విజయవంతం చేయాలని, బాధితులకు న్యాయం చేసే విధంగా ఖచ్చితమైన హామీ తీసుకునే వరకు ఈ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు.

## హన్మాన్ ఆలయంలో పూజలు

**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని జవహార్‌రోడ్‌లోని హన్మాన్ ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు పాలెపు రాముశర్మ, వినాయకశర్మల ఆధ్వర్యంలో కలశ ఉద్వాశన, సామూహిక రుద్రాభిషేకాలు, సామూహిక కుంకుమపూజలు చేపట్టారు. ఈ కార ్యక్రమంలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



# పోలీసు కానిస్టేబుల్ రాతపరీక్షలు ప్రశాంతం



**మంథని రూరల్ - ప్రభాతవార్త:** పోలీసు కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షలు ఆదివారం మంథనిలో ప్రశాంతంగా జరిగాయి. పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, రోషిణి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ఈ రాత పరీక్షల్లో మొత్తం 600 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా ప్రభుత్వ బాలికల కళాశాలలో 22 మంది, రోషిణి డిగ్రీ కళాశాలలో 23మంది విద్యార్థులు గైర్హాజరైయ్యారు. ఒక్కనిముషం నిబంధన అమలు లో ఉండటంతో విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. కాగా పరీక్ష కేం ద్రాల్లోనికి విద్యార్థుల వద్ద ఉన్న కరెన్సీ నోట్లను కూడ అనుమతివ్వకపోవటంతో దూర ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులు వారి డబ్బులు ఎక్కడ పెట్టాలో తెలియక ఇబ్బందులు పడ్డారు. మంథని ఎస్సై వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమీషనర్ సల్వాది సమ్మయ్య తెలిపారు. ఆదివారం మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ ఆదేశానుసారం ప్రతి ఆదివారం 10.10 గం.లకు మున్సిపల్ కమీషనర్ ఆదేశాలతో సానిటరి ఇన్స్పెక్టర్ మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని 2వ వార్డులలో కౌన్సిలరు యామరాజయ్య ఆధ్వర్యంలో టైర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి కుండీలలో ఉన్న నీటిని తొలగించారు. అనంతరం దోమల నివారణకు మాలతిన్ స్ప్రే చేయించి బ్లీచింగ్ పౌడర్ మురికి కాలువలలో వేయించారు. ఖాళీ ప్లాట్‌లలో నీరు నిల్వ ఉండడం వలన ఆయిల్ బాల్స్ వేశారు. అనంతరం కౌన్సిలర్ పురుషోత్తం మాట్లాడుతూ మన ఇంటిలో, పరిసరాల్లో ప్రతి ఆదివారం కుండీలలో, కూలర్స్‌లలో పాతబడిన టైర్లలో కొబ్బరిచిప్పల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. నీరు నిల్వ ఉన్నట్లయితే లార్వా తయారై దోమలు వ్యాప్తి చెంది రోగాలు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకున్నట్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ముజిబ్, ధర్మేంధర్, పారిశుద్ధ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జేఈఈ అడ్వాన్స్,కానిస్టేబుల్ పరీక్షలు



**రామగిరి-ప్రభాతవార్త:** మంథని జేఎన్‌టీయు యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రశాంతంగా జేఈఈ పరీక్షతో పాటు కానిస్టేబుల్ పరీక్షలు ఆదివారం జరిగాయి. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలో గల మంథని జేఎన్‌టీయు యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ సంవత్సరం మొట్ట మొదటి సారిగా జరిగిన జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు మొత్తం 110 మంది విద్యార్థులకు గాను 6గురు విద్యార్థులు గైరాజరైనారని, 104 మంది విద్యార్థులు పరీక్షా రాశారని కాగా ఈ పరీక్ష నిర్వహణ పర్యవేక్షనకు మద్రాస్ ఐఐటీకి చెందిన పరిశీలకులు వచ్చారని, అదే విధంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరిక్షకు మొత్తం 1128 మందికి గాను 1048 మంది హాజరై పరీక్ష రాయగా 80 మంది గైరాజరైనారని మంథని జేఎన్‌టీయు యూనివర్శిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్స్‌పాల్ విష్ణువర్ధన్ తెలిపారు. అదే విధంగా ఈ పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. అదే విధంగా ఏలాంటి అసంగీక కార్యక్రమాలు చోటు చేసుకోకుండా రామగిరి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు అభినందన

**కరీంనగర్ స్పోర్ట్స్, ప్రభాతవార్త:** రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టును కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆద్వర్యంలో ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నగరంలోని వావిలాలపల్లిలో గల అల్ఫోర్స్ టైనీ టాట్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి, అధ్యక్షుడు బి.మధుసూధన్‌రెడ్డిలు పుష్పగుచ్చాలు, మెమెంటోలతో అభినందించి మాట్లాడారు. క్రీడల ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సైక్లింగ్ పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని, ఉత్సాహంతో పాటు కార్యకలాపాలను చురుకుగా నిర్వర్తించవచ్చని సూచించారు. సెప్టెంబర్, అక్టోబర్‌లో నిర్వహించబోయే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు జిల్లా యంత్రాంగం సహకారంతో సన్నాహాలు చేస్తున్నామన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు, ప్రతినిధులు, క్రీడాకారులున్నారు.



# కల్వచర్లలో షార్ట్ ఫిల్మ్

**రామగిరి-ప్రభాతవార్త:** రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో విలేజ్ యూట్యూబ్ చానెల్ ద్వారా సందేశాత్మక లఘు చిత్రంను ఆదివారం నిర్వహించారు.వివరాల్లోకి వేళ్ళితే వినాయక చవితి వేడుకల్లో భాగంగా రామగిరి మండల కల్వచర్ల గ్రామంలో విలేజ్ టీవి యూట్యూబ్ చానెల్ డైరెక్టర్ స్నేహలత ఆధ్వర్యంలో రూపొందిస్తున్న సందేశాత్మక లఘు చిత్రంను గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దేవక్క, నటినటులు, తదితరులున్నారు.



# వరదల సమయంలో రాని ముఖ్యమంత్రి ఇప్పుడేందుకు వస్తున్నాడు..!

**- నష్టపోయిన వారిని ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి ఆదుకోవాలి - బిజెపి రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి**



**మంథని - ప్రభాతవార్త:** మంథని ప్రాంతంలో వరదలు, భారీ వర్షాలతో అనేక మంది నష్టపోయి ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తే ఇటువైపు రాని ముఖ్యమం త్రి నేడు ఏముఖం పెట్టుకుని పెద్దపల్లికి వస్తున్నాడని బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి ప్రశ్నించారు. ఆదివారం మంథని పట్టణంలోని రాంరెడ్డి కాంప్లెక్సు లోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంల ఆయన మాట్లాడారు. వరదల సమయంలో మంథని ప్రాంతం గోదావరి ముంపుతో మునిగిపోతే పట్టించుకోని ముఖ్యమంత్రి కనీసం భ ద్రాచలం మాదిరిగా ఆర్థికసహాయాన్ని అందించాలని తాము కోరినా ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన అన్నారు. వరదల్లో రైతులు అనేక రకాలుగా నష్టపోయారని ఇక్కడి రైతులు కనబడకుండా పంజాబ్ రాష్ట్రంలోని రైతులకు రూ.3లక్షలు ఇవ్వటం ఎంతవరకు సమంజసమన్నారు. రాష్ట్రంలో రైతు రుణమాఫీ ఎందుకు చేయటం లేదని ఇతర రాష్ట్రాలనుండి రైతు సంఘాల నాయకులను పిలిచి విందులు వినోదాలు ఏర్పాటు చేసి సాధించింది ఏమిటని ఆయన అన్నారు. రాష్ర ంలోని కాళేశ్వరం ప్రాజెక్టుతో నష్టపోయిన రైతులను పిలిచి ఎందుకు మాట్లాడటం లేదన్నారు. శాంతియుతంగా ఉన్న హైదరాబాద్‌లో అలజడి సృష్టించింది కెటిఆర్‌కాదా దేశంలో అనేక రాష్ట్రాల్లో మునావర్ ఫారూఖి షోలకు అనుమతి లేదని హిందూ దేవతలపైన కామెడీ చేసే షోలకు ఇక్కడ ఎందుకు అనుమతి ఇచ్చారని ఆయన అన్నారు. కెసిఆర్ కూతురు కవితపైన వస్తున్న ఆరోపణల నుండి కవిత దృష్టి మళ్లించటానికే ఇలాంటి ఎత్తుగడలు వేస్తున్నారని వీటిని ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ మూడవ విడుత ప్రజాస ంగ్రామ యాత్రను విజయవంతం చేసిన అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు వేల్పుల రాజు, పట్టణ అధ్యక్షుడు ఎడ్ల సదాశివ్, ప్రధానకార్యదర్శులు సబ్బని సంతోష్, పబ్బ తిరుపతి, ఓబిసి జిల్లా కార్యదర్శి బోయిని నారాయణ, సీనియర్ నాయకులు నాంపల్లి రమేశ్, రాపర్తి సంతోష్, వేల్పుల సత్యం, అయింటి మల్లేశ్, ఎడ్ల సాగర్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన నియామకం

**హుజూరాబాద్, ఆగష్టు 28 ప్రభాతవార్త:** ముదిరాజ్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నట్లు హుజూరాబాద్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అధ్యక్షులు గుడ్డెల్గుల సమ్మయ్య తెలిపారు. అధ్యక్షులుగా భూమ్ సాయికృష్ణ, ఉపాధ్యక్షులుగా గుడ్డెల్గుల అరవింద్, కార్యదర్శిగా గోస్కుల అరవింద్, సహాయ కార్యదర్శిగా నూనె రమేష్; కోశాధికారిగా గాలీబు నరేష్, డైరెక్టర్లుగా గోస్కుల నగేష్, గోస్కుల రాకేష్, గోస్కుల సాయి ప్రసాద్, గోస్కుల అఖిల్, గుడ్డెల్గుల మహేష్, నెల్లి అభిలాష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

# మంథని ఎంపిడివో, ఎంపివోకు సమాచారకమీషన్ నోటీసులు

**- ఈనెల 30న విచారణకు హజరుకావాలని ఆదేశాలు**

**మంథని - ప్రభాతవార్త:** మంథని మండల అభివృద్ది అధికారితో పాటు మండల పంచాయితీ అధికారి ఈనెల 30న సమాచార కమీషన్ ఎదుట హాజరుకావాలని రాష్ట్ర సమాచార కమీషన్ ఆదేశాలు జారీ చేసినట్ల ఫిర్యాదు దారుడు మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ తెలిపారు. వివరాల్లోకి వెలితే మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామపంచాయతీ పరిధిలో 2018 జనవరి నుండి 2022 జనవరి వరకు గ్రామంలో జరిగిన నూతన గృహాల నిర్మాణ అనుమతుల రిజిస్టర్, తీర్మాణాల రిజిస్టర్ అదేవిధంగా అనుమతులు పొందిన రియల్ ఎస్టేట్ వెంచర్ల వివరాలు ప్లాట్లుగా మారిన వ్యవసాయ భూముల వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు కింద 2022 జనవరి10న మండల పంచాయతీ అధికారికి సకాలంలో స్పందించలేదని ఫిర్యాదు దారుడు తెలిపారు. అదేవిదంగా అసంపూర్తి సమాచారం ఇచ్చినందున ఫిబ్రవరి 28, 2022న ఎంపిడివోకు అప్పీలుచేయటం జరిగిందన్నారు. ఎంపిడివోకూడ పూర్తి సమాచారం ఇవ్వనందున రాష్ట్ర కమీషన్‌కు అప్పీలు చేయటం జరిగిందని ఈ మేరకు కమీషన్ స్పందించచి ఈనెల 30న కమీషన్ ఎదుట ఎంపిడివో, ఎంపివో స్వయంగా

## పెద్దమ్మ తల్లికి ఘనంగా బోనాలు

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీకి పూర్వ వైభవం రావాలని కోరుకుంటూ మండలంలోని పెద్దమ్మతల్లికి సిఎస్ఆర్ ఫౌండేషన్ సహాకారంతో పెద్దమ్మతల్లి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాల కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ నుండి పెద్దమ్మ తల్లి ఆలయం వరకు పోతురాజు విన్యాసాలు, డప్పుచప్పులతో మహిళలు బోనాలను నెత్తినపెట్టుకుని కాలినడకన ఊరేగింపుగా ఆలయం వరకు వెళ్ళి ఆలయంలోనే పెద్దమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. అమ్మవారి దయతో మూతపడిన కర్మాగారాన్ని తెరిపించేలా దయ చూపాలని వేడుకొన్నారు. ఈ కార్యనరకమంలో సిఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వహకులు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి, టిపిసిసి రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, బిజెపి నాయకులు వెంకట్, సురభి నవీన్‌కుమార్, రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## అనువంశిక అర్చకుల హక్కులను పునరుద్ధరించాలి

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో 128 కుటుంబాల అనువంశిక అర్చకుల హక్కులను పునరుద్ధరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం వేములవాడ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వేములవాడలోని శ్రీ శంకరమఠంలో సాధారణ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న బ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ గతంలో చల్లా కొండయ్య కమిషన్ రద్దు చేసిన వాటన్నింటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పునరుద్ధరించిందని, అలాగే తెలంగాణ ప్రభుత్వం కూడా హక్కులను పునరుద్ధరించాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మాణించింది. వేములవాడ అనువంశిక అర్చకులకు ఐడీ కార్డు ్ర ఇవ్వాలని చర్చించి తీర్మానించారు. రాబోయే రోజుల్లో దేవస్థానం అభివృద్ధి చెందితే అర్చకులను కనీసం దేవాలయాల్లోకి అనుమతించేలా కూడా లేరని, దీంతో అర్చకుల హక్కులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో వేములవాడ అనువంశిక అర్చక ట్రస్టు అడ్‌హక్ కమిటీని 10 మందితో నియమించారు. త్వరలోనే కమిటీ తీర్మానాలను, వినతిపత్రం రూపంలో ఎమ్మెల్యేలు, ఎంపీలకు, మంత్రులకు విన్నవించాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో వేములవాడ, హైదరాబాద్ భాగ్యనగర్ సమితి బ్రాహ్మణ సంఘం నాయకులు డాక్టర్ మామిడిపల్లి రాజన్న, ప్రతాప రామకృష్ణ, ఉపాధ్యాయుల సాంబశివుడు, డాక్టర్ మధు రాధాకృష్ణ, బుడంగారి మహేష్, డాక్టర్ వజ్జల శివకుమార్, నందగిరి రాజేంద్రశర్మ, పురాణం రాము, తల్లం రాజేంద్రప్రసాద్, ప్రతాప సంతోశ్, వజ్జల సతీష్ కుమార్, మధు మహేష్, చొప్పకట్ల వేణుగోపాల్, భాను, ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకరశర్మ, అర్చకులు నమిలికొండ ఉమేష్, గోపన్నగారి శివకుమార్, చంద్రశేఖర్, చర్లపల్లి భాను, చొప్పకట్ల కార్తీక్‌లతో పాటు దాదాపు 100 మంది బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్‌ల సంఘం మండల కన్వీనర్‌గా కాంపెల్లి శ్రీనివాస్

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మాజీ సర్పంచ్‌ల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బొడ్డు దేవయ్య ఆధ్వర్యంలో మండలంలోని జీకె వెంచర్‌లో మాజీ సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌ల పలు డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముస్తాబాద్ మండల మాజీ సర్పంచ్‌ల కన్వీనర్‌గా చీకోడు మాజీ సర్పంచ్ కాంపెల్లి శ్రీనివాస్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ప్రకటించి మండల మాజీ సర్పంచ్‌ల సమక్షంలో శ్రీనివాస్‌కు నియామకపత్రం అందించారు. అనంతరం కాంపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మండల మాజీ సర్పంచ్‌లకు రాష్ట్ర అధ్యక్షులకు ఆత్మీయ సమ్మేళనానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ మాజీ సర్పంచుల హక్కుల సాధనలో తనవంతు కృషిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## అభివృద్ధిపై ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదు

### చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మేడిపల్లి సత్యం

**రామడుగు, ప్రభాతవార్త:**

మండల కేంద్రానికి హైలెవల్ బ్రిడ్జి మంజూరై మూడున్నర సంవత్సరాలు గడిచినా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యంతో ఇప్పటివరకు పూర్తికాలేదని చొప్పదండి నియోకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మేడిపల్లి సత్యం విమర్శించారు. ఆదివారం మండల కేంద్ర వాగు శివారులో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బ్రిడ్జి నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేడిపల్లి సత్యం మాట్లాడుతూ చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు అభివృద్ధిపై ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని, ఎంతసేపు కాంట్రాక్టర్ల దగ్గర నుంచి వచ్చే కమిషన్లు, కానా పీనా సోనా తప్ప మరో ఆలోచన లేదన్నారు. బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రభుత్వం 7.90 లక్షల రూపాయలను ప్రభుత్వం మం జూరు చేస్తే మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ బ్రిడ్జి కాంట్రాక్టర్ వద్ద ముడుపులు తీసుకుని శంకుస్థాపన చేశారని, తాజాగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కూడా బ్రిడ్జి నిర్మాణ కాంట్రాక్టర్ వద్ద భారీగా ముడుపులు దండుకున్నారని ఆరోపించారు. ధర్మపురి ఎమ్మెల్యే మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు నియోజకవర్గ పరిధిలోని ప్రజలు నాయకులతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నాయని, కనీసం ఆయనైనా చొరవ తీసుకుని బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చూడాలన్నారు. బ్రిడ్జి నిర్మాణ జాప్యంతో పెగడపల్లి, చొప్పదండి, గంగాధర, గొల్లపల్లి నాలుగు మండలాల ప్రజలు ఇబ ్బందులు పడుతున్నారని, ఆర్అండ్‌బి ఇంజనీర్‌ని అడిగితే భూసేకరణ పేరుతో కుంటిసాకులు చెబుతున్నారని మండిపడ్డారు. ప్రాజెక్టులు, కాలువల నిర్మాణం కోసం రైతుల నుంచి బలవంతంగా భూములు భూసేకరణ చేసిన అధికారులు బ్రిడ్జి నిర్మాణంలో ఎందుకు ఉత్సా హం చూపించడం లేదని ఆయన ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులు, అధికారుల వద్ద కమిషన్లు దండుకున్న మాజీ ఎమ్మెల్యే బొడిగెశోభకు గత ఎన్నికల్లో డిపాజిట్ కూడా దక్కలేదని, ఆమెకు పట్టిన గతే ప్రస్తుత చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు పట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు. వారం రోజుల్లో బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టకపోతే జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న, వెంకట్ రాంరెడ్డి, బిసి సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు, సర్పంచ్ కోల రమేశ్, ఎంపిటిసి సభ్యుడు జవ్వాజి హరీష్, నాయకులు కాడె శంకర్, నర్సి ంగమ్ రాయుడు, కృష్ణంరాజు, హనీ, సహృదయ్ తదితరులున్నారు.



## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం ఘన్ముకుల గ్రామంలో ఆదివారం ఎస్ఎమ్ఆర్ ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఎస్ఎమ్ఆర్ ఆసుపత్రి వ్యవస్థాపకుడు ఘన్ముకుల వాస్త్యవ్యుడైన మిరాల రాజీరెడ్డి తన స్వగ్రామంపై ఉన్న మమకారంతో గ్రామ ప్రజలకు వైద్య సేవలందించాలనే ఉద్దేశ్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిబిరాన్ని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. దీనిని జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్య క్షులు నాగిడి సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో కొనసాగింది. శిబిరంలో వివిధ రకాల ప్రత్యేక వైద్య నిపుణులు 800 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సునీత మల్లారెడ్డి, విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ కొమురయ్యతో పాటు పాల్గొన్నారు.



## 23వ రోజుకి చేరిన సుంకరి ఇస్సాదారుల సంఘం సమ్మె

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ముందు సుంకరి ఇస్సాదారుల సంఘం మండల అధ్యక్షుడు తలారి రాజు ఆధ్వర్యంలో ఐదు ప్రధానమైన డిమాండ్లతో నిర్వహిస్తున్న సుంకరి ఇస్సాదారుల నిరవదిక సమ్మె 23వ రోజుకు చేరింది. ఇకనైనా ప్రభుత్వం మా న్యాయమైన డిమాండ్లను తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాజమల్లు, విజయ్, రవి, బాలరాజు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం పర్యటనలో విద్యాసంస్థల బంద్ ప్రకటించడం అవివేకం

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

సీఎం కేసీఆర్ రాకతో విద్యాసంస్థల బంద్ విద్యాశాఖాధికారి ప్రకటించడాన్ని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంగా వ్యతిరేకిస్తున్నామని జిల్లా అధ్యక్షుడు ఈదునూరి ప్రేమ్, జిల్లా కార్యదర్శి బాలసాని లెనిన్ కొత్తగూడెంలోని 3వ రాష్ట్రం మహాసభ నుండి ఒక ప్రకటనలో తెలియజేశారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి ఈ నెల 29న రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ రానై ఉండగా అత్యుత్సా హంతో విద్యసంస్థలను బంధు ప్రకటించడం ఏంటి అని అన్నారు. మన ఊరు-మన పథకంలో అనేక అవకతవకలు జరిగాయని నిధులు కేటాయించన పాఠశాలలో అభివృద్ధి పనులే జరుగడంలేదని, జిల్లా వ్యాప్తంగా అనేక పాఠశాలలో త్రాగునీరు, మరుగుదొడ్డు, ఆటస్థలం, మధ్యాహ్న భోజనం వంటి ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిపైన శ్రద్ధలేని అధికారులు సెలవు ప్రటించడం ఏంటని నిప్పెరపొయ్యారు.



## మిత్రుని కుటుంబానికి చేయూత

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్‌కాలనీలోని సింగరేణి పాఠశాలలో 1992-93లో పదవ తరగతి చదువుకున్న బాల్య మిత్రుడు సొన్నాయి టెంకమ్ వెంకటేశం అనారోగ్యంతో బాధపడుతుండగా తోటి మిత్రులు ఆర్థిక చేయూత అందించి తమ స్నేహాన్ని చాటుకున్నారు. ఆదివారం వెంకటేశం స్వగృహంలో కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ఓదార్పునిచ్చారు. ఆయన చికిత్స నిమిత్తం మిత్ర బృందం సభ్యుల ద్వారా సేకరించిన రూ.68వేలను వారి కుటుంబ సభ్యులకు అందించి తమ ఔదార్యాన్ని చాటారు. కార్యక్రమంలో సరిత, రమాదేవి, సుజాత, రాంరెడ్డి, వేశాల శ్రీనివాస్, దొరగండ్ల సాంబమూర్తి, పుట్ట శంకర్, నాగరాజు, ఎన్.రాజేశం, తాడూరి సంపత్, రాజేందర్, రవీందర్, శేఖర్, ఖాన్, అక్బర్, రాజేశం, తదితరులున్నారు.

## ఎడ్ల లక్ష్మిరాజంకు పరామర్శ

వీర్నపల్లి, ప్రభాతవార్త:

వీర్నపల్లి మండలం అడవిపదిరకు చెందిన సర్పంచుల ఫోరం



మండలాధ్యక్షుడు ఎడ్ల లక్ష్మిరాజం తల్లి సత్తవ్వ ఇటివల అనారోగ్యంతో మృతి చెందింది. బాధిత కుటుంబాన్ని ఏఎంసీ చైర్మన్ కొండ రమేష్‌గౌడ్ ఆదివారం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తిప్పవరం భాస్కర్, ముడుపు తిరుపతిరెడ్డి, రమేష్, సంతోష్, నక్క హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

వీర్నపల్లి, ప్రభాతవార్త:

నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని సర్పంచి దినకర్ అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో



లబ్ధిదారులకు ఆదివారం సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు బోయిని రవి, తెరాస గ్రామశాఖ అధ్యక్షుడు నాగరాజు, నాయకులు దేశరాజు దేవేందర్, పెడుతనపల్లి శేఖర్, హన్మాండ్లు, రాజ్‌కుమార్, రజినీకాంత్, నర్సయ్య, పృద్వీరాజ్, నాగరాజు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహాల ఏర్పాటుకు దరఖాస్తు తప్పనిసరి

వీర్నపల్లి, ప్రభాతవార్త:

వినాయక విగ్రహాల ఏర్పాటులో నిర్వహకులు పోలీసుల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్సై అపూర్వరెడ్డి అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో ఆదివారం మాట్లాడారు. పోలీసుశాఖ ప్రత్యేకంగా రూపొందించిన వెబ్‌సైట్‌లో మంటపాలు, విగ్రహం, నిర్వాహకుల వివరాలు నమోదు చేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని చెప్పారు.





## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమీషనర్ సల్వాది సమ్మయ్య తెలిపారు. ఆదివారం మున్సిపల్ శాఖ మంత్రి



కెటిఆర్ ఆదేశానుసారం ప్రతి ఆదివారం 10.10 గం.లకు మున్సిపల్ కమీషనర్ ఆదేశాలతో సానిటరి ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని 2వ వార్డులలో కౌన్సిలరు యామరాజయ్య ఆధ్వర్యంలో టైర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి కుండీలలో ఉన్న నీటిని తొలగించారు. అనంతరం దోమల నివారణకు మాలతిన్ స్ప్రే చేయించి బ్లీచింగ్ పౌడర్ మురికి కాలువలలో వేయించారు. ఖాళీ ప్లాట్‌లలో నీరు నిల్వ ఉండడం వలన ఆయిల్ బాల్స్ వేశారు. అనంతరం కౌన్సిలర్ పురుషోత్తం మాటాడుతూ మన ఇంటిలో, పరిసరాల్లో ప్రతి ఆదివారం కుండీలలో, కూలర్స్‌లలో పాతబడిన టైర్లలో కొబ్బరిచిప్పల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. నీరు నిల్వ ఉన్నట్లయితే లార్వా తయారై దోమలు వ్యాప్తి చెంది రోగాలు వ్యాప్తి చెందుతాయని తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యాన్ని కాపాడుకున్నట్లేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ముజిబ్, ధర్మేంధర్, పారిశుధ్య సిబ్బంది,పాల్గొన్నారు.

## ఎంఐఎంతో కలిసి హిందువుల సాంప్రదాయాలను దెబ్బతీస్తున్న టిఆర్ఎస్

### -బిజెవైఎం రాష్ట్రకార్యవర్గ సభ్యుడు నవీన్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ఎంఐఎంతో కలిసి హిందువుల సాంప్రదాయాలను దెబ్బతీస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం బిజెవైఎం రాష్ట్రకార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం మిత్రపక్షమైన ఎంఐఎంతో కలిసి హిందువుల మనోభావాలను దెబ్బతీస్తు వినాయక నవరాత్రుల ఉత్సవాలపై నిబంధనల పేరుతో కొత్త రూల్స్ పెట్టడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో స్వేచ్ఛగా దైవభక్తి కూడా నిర్వహించుకోలేని దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడింది దైవ భక్తి పేరుతో వినాయక



నవరాత్రుల ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా అధికారులు సహకరించాలని తప్ప నిబంధనల పేరుతో హిందువుల మనోభావాలను దెబ్బతీస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. వినాయక నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మున్సిపల్ పాలకవర్గం అన్ని వసతులను ఏర్పాటు చేయాలని, విద్యుత్ ఆధికారులు సహకరించాలని కోరారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

మండలంలోని నాగారం గ్రామానికి చెందిన ఒడ్నాల హరిప్రియాంక



ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ ద్వారా సిఎం ఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా 8వేల రూపాయల చెక్ మంజూరు అయ్యింది. ఈ మేరకు ఆదివారం నాగారం పంచాయతీ కార్యాలయం ఆవరణలో లబ్ధిదారు హరిప్రియాంకకు సర్పంచ్ ఇటవేన కొమురమ్మ కొమురయ్య చెక్ అందజేశారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు ఢీకొండ కొమురయ్య, నాయకులు మేకల సంపత్ యాదవ్, నడిగొట్టు సంపత్, పెండ్లి నారాయణ, పంతకాని రవి, ఒడ్నాల సతీష్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ నేతల పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో ఇటీవల



మరణించిన మూగలక్ష్మి, నాగుల సంతోష్, మెట్టు రాజయ్య, ఉప్పు నంబయ్య, కందికట్ల రాధక్క కుటుంబాలను కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, కాంగ్రెస్ నాయకులు చాంద్ పాషా, వార్డు సభ్యులు ఆకోజు అశోక్, బొనగాని రమేష్, బైరి రాజు, తుమ్మల సదయ్య, మాజీ వార్డు సభ ్యులు మండల రవీందర్, కాంగ్రెస్ నాయకులు తోడేటి శశి కుమార్, దామ మల్లేష్, దామ మదన్, చొప్పరి సదయ్య, మార్త మల్లయ్య, నిమ్మతి రాయమల్లు, యూత్ నాయకులు వీరగోని అంజి తదితరులున్నారు.

## మోకాళ్లపై కూర్చొని విఆర్‌ఎల నిరసన

ముత్తారం, ప్రభాతవార్త.

హామీలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ విఆర్‌ఎలు చేపట్టిన నిరవదిక సమ్మెలో భాగంగా 35వ రోజు ఆదివారం విఆర్‌ఎలు మోకాళ్లపై సమ్మె శిబిరంలో కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విఆర్‌ఎల మండల అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ... ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హామీలన్నింటిని నెరవేర్చాలని, లేకపోతే కుటుంబ సభ్యులతో కలిసి మిలియన్ మార్చ్ కార్యక్రమాన్ని చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కూరాకుల రాజు, కన్వీనర్ శ్రీధర్, మండల విఆర్‌ఎలున్నారు.



# పక్కాగా సాగు లెక్క...

ఆదిలాబాద్ వార్త

* మండలంలో కొనసాగుతున్న పంట వివరాల నమోదు
* నాలుగు క్లస్టర్లలో పంటల నమోదు సర్వే
* ఇప్పటి వరకు 75శాతం పూర్తి

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

ఒక పంటల లెక్కలు పక్కాగా ఉండనున్నాయి. సాగు వివరాల కోసం ప్రభుత్వం క్షేత్రస్థాయి సర్వే ప్రారంభించింది. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలంలో రైతులు వానాకాలం పంటల సాగు వివరాల నమోదు ప్రారంభమైంది. మండలంలోని రైతులు సుమారు 36860 ఎకరాల్లో వానాకాలం పంటలు సాగు చేస్తున్నట్లు వ్యవసాయ శాఖ అంచన వేసింది. 8750 ఎకరాల్లో వరి పంట, 24390 ఎకరాల్లో పత్తి పంటలు సాగు చేయడంతో పాటు కంది, కూరగాయలు, తదితర పంటలు కూడా సాగు చేస్తున్నట్లు వ్యవసాయాధికారులు చెప్పున్నారు. రైతులు వేసుకున్న పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ వ్యవసాయశాఖ యంత్రాంగం సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. వీరిని మండలవ్యవసాయాధికారితో పాటు ఏడీఏలు పర్యవేక్షించి దిశానిర్దేశం చేస్తున్నారు.

### కొనుగోళ్లు సులభతరం...

సర్వేతో ఆన్‌లైన్‌లో పంటల వివరాలు పూర్తిగా నమోదు కానున్నాయి. దీని ఆధారంగా ప్రభుత్వం కొనుగోళ్లు చేపట్టనుంది. ఆన్‌లైన్‌లో నమోదైన రైతుల నుండి ప్రభుత్వం పంట ఉత్పత్తులను కొనుగోలు చేసే అవకాశమున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. సర్వేలో రైతు ఏ పంట వేశాడు. ఎంత విస్తీర్ణంలో వేశాడు. నీటి వసతి తదితర వివరాలను సేకరిస్తున్నారు. అంతర పంటనా, లేక విడి పంటనా అనే వివరాలతో పాటు అంతర పంటలో ఏయే పంటలు సాగు చేస్తున్నారు. గతంలో ఏ పంటలు సాగు చేశారు. దిగుబడి ఎంత వచ్చింది అనే వివరాలు కలిపి సుమారు 8 అంశాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. దీంతో కొనుగోళ్ల సమయంలో ఇబ్బందులు ఉండవని పలువురు పేర్కొంటున్నారు. కాగజ్‌నగర్ మండలంలో ఇప్పటి వరకు 75శాతం సర్వే పూర్తయిందని గడువులోగా వందశాతం పూర్తి చేస్తామని వ్యవసాయాధికారులు తెలిపారు.



పంటల వివరాల నమోదు పరిశీలిస్తున్న ఏవో రామకృష్ణ




పంటల వివరాల నమోదును పరిశీలిస్తున్న ఏడీఏ మనోహర్

### క్షేత్రస్థాయిలో ఆన్‌లైన్ సర్వే...

వ్యవసాయ శాఖలో పనిచేసే వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలలో రైతుల పొలాల్లోకి వెళ్లి పంటలు పరిశీలిస్తూ సర్వే చేస్తున్నారు. మండలంలోని నాలుగు క్లస్టర్ల స్థాయిలో పూర్తిస్థాయిలో సర్వే పూర్తి చేసేందుకు ఏఈఓలు పంటలను పరిశీలించి ఆన్‌లైన్‌లో పొందుపరుస్తుండగా ప్రధానంగా పంటల నమోదులో సర్వే నంబర్, రైతులు సాగుచేసే పంటల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదును మండల వ్యవసాయాధికారి , ఏడీఏలు పర్యవేక్షించి ఏఈఓల పనితీరును పరిశీలిస్తున్నారు. రైతులు తాము పండించే పంటల్లో ఏదైనా సమస్య వస్తే వెంటనే సంబంధిత ఏఈఓకు సమాచారం అందిస్తూ వారి సూచనల మేరకు నాణ్యమైన ఎరువులు మందులు వేయాలని సూచిస్తున్నారు.

### పగడ్బందీగా సర్వే : మండల వ్యవసాయాధికారి, రామకృష్ణ



రైతులు సాగుచేసిన పంటల సర్వేను పగడ్బందీగా చేపడుతున్నాం. పంట వివరాలతో పాటు యజమాని అయిన రైతుల వివరాలను పొలాల వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తరణ అధికారులు పంట వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఇప్పటి వరకు నాలుగు క్లస్టర్లలో 75 శాతం పంటల నమోదు సర్వే పూర్తయింది. గడువులోగా వందశాతం సర్వే పూర్తిచేస్తాం.

## ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

ముధోల్,ప్రభాతవార్త

ఉత్సవాలను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని ముధోల్ ఎస్ఐ తిరుపతి అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ముధోల్‌లోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన శాంతి కమిటి సమావేశంలో ఆయా గ్రామాల గణేష్ మండలి సభ్యులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన కమిటి సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ వినాయక చవితి నిమజ్జనం శోభాయాత్ర ప్రశాంతంగా జరగడానికి సహాయ సహకారాలు అందించాలన్నారు. శోభాయాత్ర సందర్భంగా డీజేలకు అనుమతి లేదని వెల్లడించారు. గణేష్ మండలి సభ్యులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గణేష్ మండలి సభ్యులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ తిరుపతి



## ఘనంగా వామన్ దాదా జయంతి ఉత్సవాలు

ముధోల్,ప్రభాతవార్త

మండల కేంద్రమైన ముధోల్ ఆదివారం అంబేద్కర్ చౌరస్తా వద్ద మహాకవి వామన్ దాదా కరడక్ 100వ జయంతి ఉత్సవాలను భారతీయ బౌద్ధసభ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి, వామన్‌దాదా కరడక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బహుజనులను తన సాహిత్యంతో చైతన్య వంతులు చేయడానికి విశేషంగా కృషిచేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెరాస మండల అధ్యక్షుడు అఫ్రోజ్‌ఖాన్, కోఆప్షన్ సభ్యుడు ఖాలిద్, భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర సంస్కార విభాగ ఉపాధ్యాక్షుడు వాగ్మరే నారాయణ, సంరక్షణ విభాగ్ రాష్ట్ర ఇంచార్జి వాగ్మరే కెర్బా, భారతీయ బౌద్ధ మహాసభ నాయకులు గంగాదర్ చందనే, గంగాధర్ సోస్కాంబ్లీ, అశోక్ వాగ్మరే, విశ్వంబర్, దత్తారావు, వందేమాతరం, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తీజ్ ఉత్సవాలు





**లోకేశ్వరం,ప్రభాతవార్త**

మండలంలోని సేవాలాల్ తాండాలో ఆదివారం రోజుల బంజారా యువతులు తీజ్ ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో కన్నుల పండుగవగా నిర్వహించి, తమ తమ మొక్కులను చెల్లించుకున్నారని, సర్పంచ్ యశోదబాయి ఉత్తం తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్, కుల పెద్దలు మాట్లాడుతూ ప్రతీ ఏటా తీజ్ పండుగను నిర్వహించుకోవడం బంజారాలలో అనాదిగా వస్తున్న ఆచార సాంప్రదాయాల పండగలలో ఒకటని, ఈ పండుగను ప్రతి ఏటా నిర్వహించుకుంటామని, ముఖ్యంగా ఈ పండగ పెళ్లి కాని యువతులు ఎంతో ఆడంబరంగా, అట్టహాసంగా జరుపుకుంటారని, ఈ పండుగ తొమ్మిది రోజుల పాటు నిర్వహిస్తారని మొదటి రోజు చిన్న చిన్న గుల్లలను తీసుకొని అందులో నాణ్యమైన మట్టిని వేసి గోధుమ గింజలు చల్లి రోజుకు రెండు పూటలా నీళ్ల పోస్తారని, ఐదు నుండి ఆరు రోజులకు మొలకలు వస్తాయని, వాటినే తీజ్ అంటారని, పెళ్లి కాని ప్రతీ అమ్మాయి తీజ్ వద్దకు తొల్మిది రోజుల పాటు వెళ్లి ఆడి, పాడి వస్తారని, తొమ్మిదవ రోజు తెల్లవారుజాము నుండే పండగ వాతావరణం నెలకొంటుందని, యువతులు అందంగా ముస్తాబై, తీజ్ గుల్లలను ఎత్తుకొని చెరువు గట్ల వద్దకు వెళ్లి పాటలు పాడుతూ నృత్య కార్యక్రమాలు నిర్వహించి, తీజ్ గుళ్లను చెరువులో నిమజ్జనం చేస్తారని తమను అందమైన మంచి సుగుణాలున్న భర్తలను ప్రసాదించమని, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధలైలా తీజ్ పండగను జరుపుకుంటారని పండగ విశిష్టతను గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, యువతులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వీఆర్ఏల నిరవధిక సమ్మె



**లోకేశ్వరం,ప్రభాతవార్త**

మండల కేంద్రమైన లోకేశ్వరం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట రెవెన్యూ సహాయకులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె 35వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు మల్కాపురం గంగన్న, జిల్లా కోకన్వీనర్ మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పనిచేసే తమకు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామిలను తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మెను ఉప సంహరించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.

# ఎమ్మెల్సీ కవిత ఇంటిపై బిజెపి నాయకుల దాడి అప్రజాస్వామికం

* తెబొగకాసం రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావు

**నస్పూర్, ప్రభాతవార్త**

నిజామాబాద్ ఎమ్మెల్సీ, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఇంటి బిజెపి నాయకులు, కార్యకర్తలు దాడి చేయడం అప్రజాస్వామికం, అనాగరిక చర్య అని తెబొగకాసం రాష్ట్ర అధ్యక్షుడు బి.వెంకట్రావు అన్నారు. ఆదివారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని, తగిన రీతిలో బుద్ధి చెబుతామని బిజెపి నాయకులను హెచ్చరించారు. కవిత నిజాయితీగా, నిస్వార్థంగా ప్రజా సేవ చేస్తున్నారని, తెబొగకాసం గౌరవ అధ్యక్షురాలు కవిత నాయకత్వంలో సిఎం కేసిఆర్‌ను కలిసి సింగరేణి కార్మికులకు దేశంలో ఏ ప్రభుత్వరంగ సంస్థలో, కోల్ ఇండియాలో లేని ఎన్నో డిమాండ్లను సాధించినట్లు పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని, కారుణ్య నియామకాల ద్వారా సింగరేణిలో ఉద్యోగుల వారసులకు ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. బిజెపి అధినాయకత ్వం పలు రాష్ట్రాల్లోని ప్రభుత్వాలను కూల్చివేయడానికి కుట్రలు పన్నుతున్నారని, ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో మతవిద్వేషాలను రెచ్చగొట్టడానికి బిజెపి నాయకులు కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. కార్మికవర్గం ఎమ్మెల్సీ కవితకు అన్నివేళలా అండగా ఉంటుందన్నారు. నేడు పెద్దపల్లి జిల్లాలో జరిగే సిఎం కేసిఆర్ బహిరంగ సభలో సింగరేణి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెబొగకాసం ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు కెంగర్ల మల్లయ్య, నాయకులు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఈసంపల్లి ప్రభాకర్, ధీకొండ అన్నయ్య, మంద మల్లా రెడ్డి, ఏనుగు రవీందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, శ్రీనివాస్, ,ఎంబడి తిరుపతి, మెండె వెంకటి, సదయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# నిర్మల్ వార్త



## సమస్యల సాధనకై వీఆర్ఏల సమ్మె

**ముధోల్,ప్రభాతవార్త**

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రమైన ముదోల్‌లోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో వీఆర్ఏలు చేపట్టిన సమ్మెఆదివారంకు 35వ రోజుకు చేరింది. వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు వరగంటి రాములు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు నిరసనలు కొనసాగిస్తామని వెల్లడించారు. ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించాలని కోరారూ ప్రభుత్వం వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు గంగాధర్, కార్యదర్శి షేక్ అమిర్ వీఆర్ఏలు సాయినాథ్, సాయన్న, ధర్మ మిత్ర, రామబాయి, లింగవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## ముద్ధుడి బోధనలు అనుసరణీయం

**- బిఎస్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్ గడపాలే**

**ముధోల్,ప్రభాతవార్త**

ప్రపంచానికి శాంతి అహింసయుత మార్గం చూసిన బుద్ధుని బోధనలు అనుసరణీయమని భారతీయ బౌద్ధ వమాసభ రాష్ట్ర అద్యక్షుడు ప్రభాకర్ గడపాలే అన్నారు. ఆదివారం తానూర్ మండలంలోని కళ్యాణి గ్రామంలో భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్షావాస్‌లో బౌద్ధ ధర్మము ప్రత్యేకతలు అనే అంశంపై కార్యక్రమంలో మాట్లాడారు. సమాజంలో ప్రజ్ఞ, మైత్రి పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మూఢనమ్మకాలను దూరంగా ఉంటూ వైజ్ఞానిక మార్గంలో ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఐ రాష్ట్ర సంస్కార్ విభాగ్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు వాగ్మరే నారాయణ్, సంరక్షణ విభాగ్ ఇంచార్జి వాగ్మరే కెర్బా, జిల్లా నాయకులు ఆనంద్‌రావు బోతే, పండిత్ వాగ్మరే శంకర్ కాలేవార్, భారతీయ బౌద్ధమసభ మండలాల నాయకులు, ఉపాసకులు, ఉపాసికలు, తదితరులు పాల్గొన్నారు.



# వినాయక చవితికి గణేష్ విగ్రహాలు సిద్ధం...

*** జోరుగా వినాయక విగ్రహాల తయారీ * భారీగా పెరిగిన ధరలు**






**కాగజ్‌నగర్,ప్రభాతవార్త**

మరో మూడురోజుల్లో వినాయక చవితి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. కరోనా కారణంగా గత రెండేళ్లుగా వినాయక చవితి అంతంత మాత్రంగా జరుపుకున్న యువకులు ఈ ఏడాది ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. విగ్రహాలు తయారు చేసే వారికి రెండేళ్లుగా సరైన వ్యాపారం సాగలేదు. కరోనా ఆంక్షలు ఉండడం, తయారు చేసిన విగ్రహాలను కొనుగోలు చేయక షెడ్లకే పరిమితమయ్యాయి. ఈ ఏయేడాది వినాయక విగ్రహాల ధరలు భారీగా పెరిగాయి. కాగజ్‌నగర్ పట్టణంలోని తిరందాజ్ ఏరియా, మార్కెట్ ఏరియా, పెట్రోల్‌పంప్ ఏరియాలో వివిధ రకాల వినాయక విగ్రహాలను వ్యాపారులు అమ్ముతుండడంతో సిర్పూర్ నియోజకవర్గంలోని దహెగాం, బెజ్జూర్, పెంచికల్‌పేట్, చింతలమానేపల్లి, సిర్పూర్(టి),కౌటాలతో పాటు జిల్లా కేంద్రం ఆసిఫాబాద్ నుండి సైతం కాగజ్‌నగర్ పట్టణానికి వచ్చి ఇప్పటికే గణనాథుల విగ్రహాలను బుకింగ్ చేయించుకున్నారు. మరికొంత మంది విగ్రహాల కోసం పెద్ద మొత్తంలో డబ్బులు చెల్లించి ముందుగానే గణేష్ విగ్రహాలను బుకింగ్ చేయించుకున్నారు. పండుగ దగ్గరపడుతున్న కొద్ది భక్తులు విగ్రహాలు నెలకొల్పడం కోసం గణేష్ మండలి సభ్యులు ఆకర్షిణీయమైన విగ్రహం కొనుగోలు చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. భారీ గణేష్ విగ్రహాలతో పాటు చిన్న చిన్న విగ్రహాలు కూడా అమ్మకానికి మార్కెట్‌లో ఉంచారు. ఇదిలా ఉండగా పర్యావరణాన్ని కాపాడడంలో భాగంగా మట్టి విగ్రహాలను తయారు చేయాలని, మట్టివిగ్రహాలను ప్రతిష్టించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

**ఆకర్షణీయమైన విగ్రహాలు...**

వినియోగదారులు ఇష్టపడే విధంగా ఆకర్షణీయమైన వినాయక విగ్రహాలను తయారు చేసి అమ్ముతున్నారు. ఒక్కో విగ్రహం సుమారు 3 అడుగుల నుండి 10 అడుగుల వరకు తయారీ చేస్తున్నారు. కొందరు ఆర్డర్ ఇచ్చి పెద్ద విగ్రహాలు తయారు చేయించుకునేందుకు ఎత్తుని బట్టి ఒక్కో విగ్రహం ధర నిర్ణయిస్తున్నట్లు వ్యాపారులు తెలుపుతున్నారు.







# ఘనంగా బడుగ ఉత్సవాలు

**తిర్యాని,ప్రభాతవార్త**

తిర్యాని మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం బడుగ పండగ ఉత్సవాలను ఆయా గ్రామాల గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శనివారం పొలాల అమవాస్య సందర్భంగా ఎడ్లను అలంకరించి వాటికి నైవేద్యాలను సమర్పించారు. అలాగే గ్రామ శివారులోని శివసందులకు సమర్పించే నైవేద్యాలను తీసి ప్రక్కన ఉంచి ఆదివారం వేకువజామున్నే ఆయా గ్రామాల గిరిజనులందరూ జాగే మాతర అంటూ నినాదానాలు చేసుకుంటూ ఉరేగింపుగా గ్రామ శివారులోని శివసంధుల వద్దకు చేరుకుని అక్కడ నైవేద్యాలు సమర్పించి తమ గ్రామాల్లోకి దుష్టశక్తులు, అంటూవ్యాధులు ధరిచేరకుండా తమను చల్లగా చూడాలని మొక్కులు చెల్లించుకుని అనంతరం గ్రామాలకు చేరుకుని బడుగ పండగను ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం గిరి గ్రామాలన్ని సందడి సందడిగా కనిపించాయి.

# ధర్నా శిబిరంలోనే మృతిచెందిన వీఆర్ఏ..

**లక్ష్మణచందా,ప్రభాతవార్త**

అనారోగ్యానికి పే స్కేల్ రాదేమోననె మనస్థాపం తోడై విఆర్ఏ(విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్) ఈర్ల సాయన్న (47) మృతి చెందిన సంఘటన మండలంలోని పార్‌పెల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గ్రామస్థులు, అధికారుల వివరాల ప్రకారం ఈర్ల సాయన్న ఈనెల 24న (30వ రోజు) మండల కేంద్రంలో జరుగుతున్న వీఆర్ఏల సమ్మెలో పాల్గొన్నారు. సమ్మెలోనే జ్వరం రావడంతో నిర్మల్ ప్రైవేటు ఆసుపత్రికి అదే రోజు సాయంత్రం తరలించారు. పరిస్థితి విషయమించడంతో నిజామాబాద్‌లోని మరో ప్రైవేటు ఆసుపత్రికి ఈనెల 25వ తేదీ సాయంత్రం తరలించారు. ఆసుపత్రిలో జ్వరంతో బాధపడుతూనే పే స్కేల్ వస్తుందో..?రాదో..? అని గత మూడు నెలలుగా జీతాలు రావడం లేదని మనస్తాపం చెందినట్లు వీఆర్ఏల మండల సంఘం ఉపాధ్యాక్షులు తేలు భూమన్న తెలిపారు. ఈ విషయంలో మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ దేవికను వివరణ కోరగా ధర్నాలో ఉండగానే జ్వరం వచ్చినట్లు, తదనంతరం మనస్తాపంతో బాధపడి మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారని అన్నారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్ తరపున రూ. 10వేలు అంత్యక్రియల కోసం ఇచ్చామని వివరించారు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ నూకల రాజేందర్, ఎంపిటిసి కంకళ్ల కళ్యాణి గోవర్ధన్ అని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీఆర్ఏల మండల సంఘం కూడా కుటుంబ సభ్యులను కలిపి ప్రగాఢ సానుభూతి తెలిపింది.







## కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త





# నిఘా నేత్రాలతో ఎంతో మేలు

**- ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి**

**లోకేశ్వరం, ప్రభాతవార్త**

నేటి అత్యాధునికి కాలానికి ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం ఎంతో మేలైన అవసరమని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. లోకేశ్వరం మండలంలోని బీలోలి గ్రామంలో ఆదివారం రోజున సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, నిజామాబాద్ జడ్పి చైర్మన్ దాదాన్న విట్టల్‌రావు ,ముందుగా స్థానిక సీతారామాలయంలో మండల నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఎంతగానో ప్రాముఖ్యత కలిగిన సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను నియంత్రించవచ్చని ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జగరకుండా దోహదపడతాయని తదితర విషయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు లోలం శ్యాంసుందర్, ఎంపీపీ లలితా భోజన్న, సర్పంచ్ సవిత నర్సింగ్‌రావు, ఎంపిటిసి విజయసాయిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రత్నాకర్ రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సోషల్ మీడియా అధ్యక్షుడు బండి ప్రశాంత్, గ్రామాభివృద్ధి కమిటి సభ్యులు, యువకులు, గ్రామస్థులు, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సప్తమి వేడుకలు

**లోకేశ్వరం, ప్రభాతవార్త**

లోకేశ్వరం మండలం కనకాపూర్ గ్రామంలో ఆదివారం రోజు వమాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శ్రావణమాసంలో ప్రారంభమైన సప్తమి వేడుకలు నెలరోజులు కొనసాగాయి. ఆదివారం ముగిసింది. ముందుగా ఆంజనేయ స్వామికి, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ నైవేద్యాలు సమర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సాలయ నరేష్, ఉప సర్పంచ్ నరసరయ్య, గ్రామస్థులు భజన మండలి సభ్యులు, తదితరులు ఉన్నారు.



# నూతన ఆసరా పెన్షన్ కార్డులను అందజేసిన ఎమ్మెల్యే

*జగిత్యాల బ్యూరో, ప్రబాతవార్త:*
జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండల కేంద్రంలో,నర్సింహులపలి ,తుంగురు,కొల్వాయి,గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్ కార్డ్ లను 566 మందికి అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం ఆయా గ్రామాలకు చెందిన 17 మంది ఆడబిడ్డలకు 17 లక్షల రూపాయల విలువగల కళా ్యణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను,10 మంది లబ్దిదారులకు మంజూరైన 3 లక్షల విలువగల సీఎం సహాయనిది చెక్కులను అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో ఎంపిపి మసర్తి రమేష్,జెడ్పిటిసి పద్మ,కెడిసిసి జిల్లా మెంబర్ రామ్ చందర్ రావు,రైతుబంధు జిల్లా కన్వీనర్ కొలుముల రమణ,రైతుబంధు సేవా సమితి మండల అధ్యక్షుడు మెరుగు రాజేశం,మండల పార్టీ అధ్యక్షులు రమేష్,సర్పంచుల ఫోరం మహిపాల్ రెడ్డి,ప్యాక్స్ చైర్మన్ నవీన్ రావు,మండల ప్రదాన కార్యదర్శి శీలం రమేష్,మండల ఉపాద్యాక్షులు జక్కుల శ్రీనివాస రావు,రామకిష్టు గంగాధర్,మండల యూత్ ప్రెసిడెంట్ గాజర్ల రాంచంద్రం గౌడ్,యూత్ ప్రధాన కార్యదర్శి అజిత్ రావు,సర ్పంచులు గర్షకుర్తి శిల్ల రమేష్,ప్రభాకర్ ,యేసుదాసు,అజ్మీర ప్రభాకర్,పర్వతం రమేష్,బందెల మరియ,రాజేశం, బోడ స్వప్న సాగర్,సీపతి రమేష్,చిక్రం రవీందర్,చిక్రం సుగుణ మారుతి,ఎంపిటిసిలు,గొర్ల సృజన,సుశిన్,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న బాలాంబిక ఫౌండేషన్ ట్రస్ట్

*జగిత్యాల బ్యూరో, ప్రబాతవార్త:*
జగిత్యాల మండలం చెర్లపల్లి గ్రామానికి చెందిన గోనె జలజ భర్త గోనె రాజిరెడ్డి గత శుక్రవారం రాత్రి అనారోగ్యంతో చనిపోయారు.వీరికి 14



సంవత్సరాల కుమారుడు,13 సంవత్సరాల కుమార్తె ఉండగా కుమారుడుకి మానసిక స్థితి సరిగ్గా లేదు.అలాగే స్వంత ఇల్లు కూడా లేకపోగా ఒక షెడ్డు కింద ఆశ్రయం పొందుతున్నారు.ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వీరి కుటుంబాన్ని చూసి నెల రోజులకు సరిపడ నిత్యవసర సరుకులను అందించారు.అలాగే వారి పాప చదుకుకోవడానికి కావలసిన సహకారం అందిస్తామని భరోసాను తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు మ్యాన సాయి వరుణ్,ఫౌండేషన్ సభ్యులు గంగిపెల్లి రత్నాకర్,జోగ నవీన్,సిరిపురం బాలాజీ,చెర్లపల్లి సర్పంచ్ దుమాల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సౌదీ,కువైట్ దేశాలకు వెళ్లేవారికి శుభవార్త

*జగిత్యాల బ్యూరో, ప్రబాతవార్త:*
కువైట్ దేశానికి ఉద్యోగానికి వెళ్లేవారు పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికేట్ (పిసిసి)దాఖలు చేయడం అనే నిబందన ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్నది.సౌదీ అరేబియా వెళ్లేవారు కూడా పిసిసి తప్పని సరిగా దాఖలు చేయాలని ఇటీవల సౌదీ ప్రభుత్వం ప్రకటించింది.విదేశాంగ శాఖ ఉన్నతాదికారి డా.ఔసాఫ్ సయిద్ ఇటీవల హైదరాబాద్‌ను సందర్శించిన సందర్భంగా పిసిసి పొ ందడంలో ఎదురౌతున్న సమస్యలను పలువురు ఆయన దృష్టికి తీసు ెకళ్లారు.వెంటనే స్పందించి ఆయన పిసిసి పొందడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం పరిధిలోని మొత్తం 5 పాస్‌పోర్ట్ సేవా కేంద్రాలు టోలిచౌక్,బేగంపేట,అమీర్ పేట, నిజామాబాద్,కరీంనగర్‌లలో అపాయింట్‌మెంట్ లేకుండానే పిసిసిల కోసం వాక్ ఇన్ దరఖాస్తులను ప్రత్యేక కౌంటర్లు పని చేసేలా డా.ఔసాఫ్ సయీద్ ఏర్పాట్లు చేశారు.ఇందుకు గల్ఫ్ కార్మికుల పక్షాన టిపిసిసి ఎన్నారై సెల్ గల్ఫ్ కన్వీనర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి,ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.డా.ఔసాఫ్ సయీద్ మే 1993 నుండి 1995 వరకు హైదరాబాద్ రీజినల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్‌గా పని చేశారు.సౌదీ అరేభియాలోని జిద్దాలో ఇండియన్ కాన్సుల్ జనరల్ గా,రియాద్‌లో,ఖతార్‌లో ఇండియన్ అంబాసిడర్‌గా పనిచేశారు.

# గాయపడిన వ్యక్తిని పరామర్శించిన జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్

*జగిత్యాల బ్యూరో, ప్రబాతవార్త:*
జగిత్యాల పట్టణంలోని 47వ వార్డ్ కౌన్సిలర్ షేక్ చంద్‌పాషా తండ్రి షేక్



షెబ్బీర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తలకి బలమైన గాయం అయి శస్త్ర చికిత్స కాగా వారి ఇంటి వద్ద పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్.వెంట తదితరులు ఉన్నారు.

# జగిత్యాల మినీ గ్రౌండ్ వర్కర్స్ అసోసియోషన్ ఆద్వర్యంలో సన్మాన కార్యక్రమం

*జగిత్యాల బ్యూరో, ప్రబాతవార్త:*
జగిత్యాల మినీ గ్రౌండ్ వర్కర్స్ అసోసియోషన్ ఆద్వర్యంలో ఆదివారం 1995 సంవత్సరం నుండి శ్రీరాముల సుదర్శన్ 49 సార్లు రక్తదానం



చేసి,వందల మందితో పలుసార్లు రక్తదానం చేయించారు.ఇ ందుకు జగిత్యాల మినీ గ్రౌండ్ వర్కర్స్ అసోసియోషన్ ఆద్వర్యంలో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ చేతుల మీదుగా శ్రీరాముల సుదర్శన్‌ను పెంబట్ల కోనాపూర్ గ్రామంలో సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ఇలాంటి వ్యక్తులు చాలా అరుదు అని 49 సార్లు రక్తదానం చేయడ ం చాలా గొప్ప విషయం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో వాకర్ సభ్యులు,వాకర్ అసోసియోషన్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు

# ముగిసిన శ్రీ అభయాంజనేయ,లలితా సహస్రణామ పారాయణ మహాయజ్ఞం

*జగిత్యాల బ్యూరో, ప్రబాతవార్త:*
జగిత్యాల జిల్లాలోని లలితా మాతా ఆలయంలో గత నెల రోజులుగా



అంగరంగ వైభవంగా జరుగుతున్న ఇంటింటి శ్రీ లలితా సహస్రణామ పారాయణ మహాయజ్ఞం బూర సునిల్ గృహంలో చివరగా ఆదివారం ముగిసింది.అనంతరం అల్పాహారం భుజించారు.ఈ కార్యక్రమంలో మాతలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే చేతుల మీదుగా పెన్షన్ కార్డుల పంపిణి

*గూడూరు, ఆగష్టు 28, ప్రభాతవార్త*
మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఈనెల 29న గూడూరు మండలంలో పర్యటించనున ్నట్లు టిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి నూకల సురేందర్ తెలిపారు. మండలంలోని కొల్లాపురం, మచ్చర్ల, బ్రాహ్మణపల్లి, గూడూరు గ్రామాలలో జరిగే కార్యక్రమాలలో ఎమ్మెల్యే పాల్గొంటారని, రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఆసరా పెన్షన్‌లు మంజూరు చేసిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే పెన్షన్ కార్డులు అందజేస్తారని, అదే విధంగా గూడూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగే కార్యక్రమంలో పెన్షన్‌కార్డులతో పాటు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కూడా ధరఖాస్తుదారులకు ఎమ్మెల్యే అందజేయనున్నారని తెలిపారు.

# జగిత్యాలలో నూతనంగా నిర్మిస్తున్న వృద్ధాశ్రమం

*జగిత్యాల బ్యూరో, ప్రబాతవార్త:*
జగిత్యాల పట్టణంలో టిఆర్‌నగర్ లో 1 కోటి నిధులతో నూతనంగా నిర్మిస్తున్న వృద్ధాశ్రమం నిర్మాణ పనులను పరిశీలించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి ప్రవీణ్, కౌన్సిలర్ శివ కేసరి బాబు,ఈఈ రహమాన్,డిఈ మిలింద్, నాయకులు సుంకె మహేష్,విఘ్నేష్ తదితరులు ఉన్నారు.



# క్లాసికల్ డ్యాన్స్ స్టూడియోని ప్రారంభించిన జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి

*జగిత్యాల బ్యూరో, ప్రబాతవార్త:*
జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్ నందు నవీన్ డ్యాన్స్ స్టూడియోలో లాస్య డ్యాన్స్ అకాడమిక్ వారి క్లాసికల్ డ్యాన్స్ స్టూడియోని ప్రారంభించిన జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్స న్ డా.భోగ శ్రావణి ప్రవీణ్.ఈ కార్యక్రమంలో క్లాసికల్ డ్యాన్స్ మాస్టర్ గుండి యమున జగదీష్,స్టూడియో మాస్టర్ నవీన్,మనోజ్,నిఖిల్,ఇంద్రజ,హారిక,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



# గూడు చెదిరిన కుటుంబానికి 10 వేల ఆర్థిక సహాయం అందజేత

*కొత్తగూడ ఆగష్టు 28 ప్రభాతవార్త*
మండలంలో దుర్గారం గ్రామపంచాయితీలో దబ్బెట రమేష్ ఇల్లు శనివారం రాత్రి విధ్యుత్ షాక్ గురై పూర్తిగా కాలిపోయి నేలమట్టం బూడిద కావడంతో కట్టుబట్టలే మిగిలిపోయాయని రోదిస్తున్నారు.అది చూసిన వివిధ గ్రామాల ప్రజలు మేముసైతం మీకు తోడుగా నిలుస్తామని అంటూ ముందుకు వచ్చారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులు

**– మట్టి వినాయకులను పంపిణీ చేసిన మంత్రి గంగుల**

**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు మట్టితో చేసిన వినాయకులను పూజించాలని బిసి సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం నగరపాలక సంస్థ ఆద్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా గంగుల మాట్లాడుతూ మట్టి విగ్రహాలను పూజించుట మన సంస్కృతి, సాంప్రదాయమన్నారు. కొత్త పద్దతిలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారుచేసిన విగ్రహాలను ఎక్కువగా వాడుతున్నారని, వాటి వలన





పర్యావరణం కలుషితమై మానవ మనుగడకి ప్రమాదం ఏర్పడుతుందన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి మట్టి విగ్రహాల ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరు మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షకు మట్టి వినాయకులను నెలకొల్పి ప్రతి ఒక్కరూ వాతావరణ మార్పు కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు అన్ని మతాలకు ప్రాధాన్యమిస్తుందని, పండుగలను కూడా శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి, హరిశంకర్ తదితరులున్నారు.

# ప్రశాంతంగా కానిస్టేబుల్ అభ్యర్థుల రాతపరీక్ష

**- 1628 మంది అభ్యర్థులు గైర్హాజరు**

**- పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సిపి సత్యనారాయణ**

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** పోలీసు కానిస్టేబుల్ రాత పరీక్షలు ఆదివారం ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. కరీంనగర్ జిల్లాలో 26,698 మంది అభ్యర్థులకు గాను 55 కేంద్రాలు ఏర్పాటు చేయగా 25070 మంది హాజరయ్యారు. 1628 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించారు. పరీక్షకు కరీంనగర్ పోలీసు కమిషనర్ ఆద్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఉదయం నుంచి 9 గంటల నుంచి హాల్ టికెట్లు, ఐడి కార్డులు పరిశీలించి అభ్యర్థులను కేంద్రాల్లోకి





అనుమతించారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అభ్యర్థుల హాజరు తీసుకున్నారు. ప్రతి కేంద్రం వద్ద పెద్ద ఎత్తున పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడమే కాకుండా పహారా నిర్వహించారు. పోలీసు శాఖ గత మూడు రోజులుగా ఇచ్చిన వివిధ ప్రకటనల ద్వారా పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు. పరీక్షల సంధర్బంగా ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. పోలీస్ కమిషనర్ సత్యనారాయణ, అడిషనల్ డిసిపిలు శ్రీనివాస్, చంద్రమోహన్‌లు పరీక్ష కేంద్రాలను పరిశీలించారు.

# ఆసరా పింఛన్ల పంపిణీలో తెలంగాణ అగ్రగామి

**- 12 వేల కోట్లతో పెద్ద సంఖ్యలో సామాజిక పింఛన్లు**

**- తెలంగాణ గొప్ప లౌకిక, సంక్షేమరాజ్యం**

**- మంత్రి గంగుల కమలాకర్**

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త** దేశవ్యాప్తంగా సామాజిక పింఛన్లను (ఆసరా) పెద్ద సంఖ్యలో అందజేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని రాష్ట్ర బిసి. పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. పేదల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యమన్నారు. ఆదివారం నగరపాలక సంస్థ పరిధిలోని 34, 35, 36 డివిజన్ల లబ్దిదారులకు నూతనంగా మంజూరైన ఆసరా పింఛన్ల కార్డులను కరీంనగర్‌లో మంత్రి అందజేశారు. మంత్రి గంగుల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అందజేస్తున్న పింఛన్లలో కేంద్రం వాటా వందలో కేవలం రూ.1.80 పైసలు మాత్రమే అని పేర్కొన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో తెలంగాణ వెనుకబడి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ది సాధించిందన్నారు. కరీంనగర్ మీద ఉన్న అబిమానంతో తీగల వంతెన, మానేరు





రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు, ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పాటు 10 ఎకరాల టిటిడి ఆలయం నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. నగరంలో గతంలో 20768 పెన్షన్లు ఉండేవని, కొత్తగా 5678 మంజూరయ్యాయని తెలిపారు. ఆసరా పెన్షన్లు నిరంతర ప్రక్రియ అని వెల్లడించారు. పింఛన్ రానివారు మళ్లీ ధరఖాస్తు చేసుకుంటే మంజూరు చేస్తామన్నారు. ఈ విధంగా గడపగడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని, అందరినీ ఆదుకుంటున్న కెసిఆర్ గొప్ప మానవతా మూర్తి అని చెప్పారు. తెలంగాణ గొప్ప లౌకిక, సంక్షేమ, శ్రేయో రాజ్యంగా దేశం మొత్తం మీద పేరుగాంచిందన్నారు. అన్ని వర్గాల సర్వతోముఖాభివృద్దికి అంకితబావంత ముందుకు సాగుతున్న కెసిఆర్ పాలనకు సంపూర్ణ మద్దతునివ్వాల్సిన బాద్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ యాదగిరి సునీల్‌రావు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, కార్పోరేటర్లు గుగ్గిళ్ల జయశ్రీ శ్రీనివాస్, డిండిగాల మహేశ్, చాడగొండ బుచ్చిరెడ్డి, అతీనా తదితరులున్నారు.

## బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి గంగుల



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా గులాబీమయమయ్యింది. రాజీవ్ రహదారి మొత్తం స్వాగత తోరణాలతో నిండిపోయింది. ముఖ్యమంత్రి కెసిఆర్ జిల్లా కేంద్రానికి సోమవారం రానుండడంతో అభిమాన నేతను స్వాగతిస్తూ టిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున హోర్డింగులు, కటౌట్లు, ఫ్లెక్సీలు, బెలూన్లు, స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. పెద్దపల్లి జిల్లా సమీకృత కార్యాలయాల భవన సముదాయాన్ని ప్రారంభించడానికి జిల్లా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించనుండడంతో సిఎం కెసిఆర్‌కు ఘన స్వాగతం పలికేందుకు టిఆర్ఎస్ శ్రేణులు సిద్ధమయ్యాయి.



## బైపాస్‌రోడ్డుకు కొత్త వెలుగులు





**కరీంనగర్ కార్పోరేషన్, ప్రభాతవార్త:** కరీంనగర్ బైపాస్ రోడ్డులో బద్దం ఎల్లారెడ్డి విగ్రహం నుంచి బొమ్మకల్ ఫ్లై ఓవర్ వరకు స్మార్ట్‌సిటీ పనుల్లో భాగంగా 2 కోట్లతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను నగర మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి మంత్రి గంగుల కమలాకర్ ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపరాణి హరిశంకర్, కార్పోరేటర్లు ఐలేందర్ యాదవ్, లెక్కల స్వప్న వేణు, గందె మాధవి, బొమ్మకల్ సర్పంచ్ పురమల్ల శ్రీనివాస్, ఆకుల ప్రకాశ్, డిఈ మసూద్, స్మార్ట్‌సిటీ కాంట్రాక్టర్ హరికృష్ణ తదితరులున్నారు.

## సిఎం కేసీఆర్ సభకు భారిగా తరలిరండి

**ఎలిగేడు,ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రికే చంద్రశేఖరరావు సోమవారం పెద్దపల్లి జిల్లా నూతన కలెక్టరేట్ భవనం ప్రారంభోత్సవం అనంతరం భారీ బహిరంగ సభకు మండలంలోని ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఎలిగేడు ఎంపీపీ తానిపర్తి స్రవంతి,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామిరెడ్డి అన్నారు. గ్రామాల్లో టిఆర్ఎస్ కార్యకర్తలు ప్రజాప్రతినిధులు రైతులు సీఎం కేసీఆర్ బహిరంగ సభకు వచ్చేందుకు కార్యకర్తలు ముందుండాలన్నారు. ప్రతి గ్రామానికి ఒక బస్సును ఏర్పాటు చేశామని ప్రజలు పెద్ద ఎత్తున హాజరై సీఎం సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మాడ కొండల్‌రెడ్డి,సర్పంచులు బూర్ల సింధుజ,ఐలయ్యయాదవ్,తంగేళ్ల స్వప్న,గొల్లె కావేరి,ప్రభావతి,ఎల్లవ్వ, ఎంపీటీసీలు జన సమీకరణ సభల్లో పాల్గొన్నారు.

